ప్రకాశవద్విరుద్ధస్వభావయో రితరేతర భావానుపపత్తౌ సిద్ధాయాం,

వ్యాపి,కర్తృత్వభోక్తృత్వములు లేనివాడు. అతని సాక్షిత్వము
నకు లోనగుదంతయు నన్యకర్తృకము, అతనికంటె భిన్నమైనది
విషయమని చెప్పబడుచున్నది. విషయికంటె భిన్నమై అతని
కాంతిపరిసారమునకు లోనగునది యంతయు విషయ మన
దగును. ప్రపంచములో విషయి, విషయములను రెండుభాగ
ములుమాత్రము గలవు.విషయి కేవలజ్ఞానస్వరూపము. సాక్షి
మాత్రము. అద్దాని కాంతిపరిసారముచే నుద్దీపింపబడునది
యంతయు విషయము. విషయములయందు విషయియొక్క
కాంతిపరిసారసంబంధమే విషయియొక్క సాక్షిత్వము విషయి
త్వముగూడ నగుచున్నది దేహేన్ద్రియ మనోబుద్ధి సముదా
యము కర్తృత్వభోక్తృత్వవిశిష్టుడగు జీవుడుగూడ విషయమే
యగుచున్నాడు.

ఈవిషయి శ్రుత్యభిప్రేతమగు నాత్మయనియు విషయ
మంతయు అనాత్మస్వరూపమనియు తాత్పర్యము. విషయి
విషయములు రెండు నొకచోట నుండి
నను అత్యంతము విరుద్ధస్వభావములు
గలవగుటంజేసి వానిలో నొకదానిం
జూచి మఱియొకటి యని భ్రమచెంద నవ
కాశము విసుమంతయు లేదు. మంచాంధకారమున చీకటి
వెలుగులు రెండు నొక్కచోట నుండును. కాని చీకటి వెలు
గనిగాని వెలుగు చీకటియనిగాని పొరబడుటకు వీలులేదు.

తమః ప్రకాశవత్
విరుద్ధస్వభావయోః
అను శబ్దముల
యర్థము.

తద్ధర్మాణామపి సుతరామితరేతర భావానుపపత్తిరిత్యతోఽస్మత్ప్ర

వాని స్వభావము లంత విరుద్ధములు. చీకటివెలుగులవలెనే విషయి విషయములుగూడ నత్యంతము భిన్నములు. వానిలో నొకదానిజూచి మరియొకటియని పొరబడ శక్యముకానంత విరుద్ధములుగ నున్నవి. కనుక నవి రెండు నొకదానిభావ మును మఱియొకటి బొందుచున్నవనుట యుక్తము గాదు.

విషయివిషయముల కన్యోన్యభావ మసంభవమగు చుండ వాని ధర్మములకుగూడ నట్టి యన్యోన్యభావ మసంభవమగును. సత్యజ్ఞానానందములు విషయిధర్మములు. స్థూలత్వము కృశత్వము గౌరత్వము, స్థితి, గతి, ఉల్లంఘనము మొదలగునవి దేహధర్మములు. మూకత్వ కాణత్వ బధిరత్వాదులు వచనాదానగమన విసర్గాదులు మొదలగునవి, యింద్రియ ధర్మములు. కామవిచికిత్సాదులు మనోధర్మలు. నేను నేను జ్ఞానమువలనగలుగునది అహంతాధర్మము. ఈమొదలగునవి యన్నియు విషయధర్మములు. ఇట్లు దెలియవచ్చుచున్న విషయివిషయధర్మములుగూడ విషయివిషయముల వలె నత్యంతము విరుద్ధములు కనుక నొకదాని ధర్మములు మఱియొకదానివి య్యని పొరబడ శక్యముగాదు. ఒకవస్తువుగాని ధర్మముగాని మరియొక వస్తువుయొక్కగాని ధర్మముయొక్కగాని భావమునొందుట తాదాత్మ్యభావమందురు.

తద్ధర్మాణాం అపి అను శబ్దమున కర్థము.

త్యయగోచరే విషయిణి చిదాత్మకే యుష్మత్ప్రత్యయ గోచరస్య

విషయివిషయములకు గల యత్యంతవైలక్షణ్యమును "చిద్ధాత్మకే" యను విశేషణముచే నుఱింత స్పష్టము చేయు చున్నారు. చిదాత్మకమన జ్ఞానస్వరూప మని యర్థము. విషయి చిదాత్మకమన సాక్షిరూపమున నున్న విషయి కేవల జ్ఞానస్వరూపమని భావము. చిదాత్మకే యనుపదము విషయికి విశేషణమ్ముగ కాన్పించుచున్నను నిజముగా విశేషణముగాదు. విషయి పరమార్థముచే నేట్టిధర్మములు లేనిది. అది నిర్విశేషము. సత్యానంతాదులుగూడ నిజముగ సద్ధాని ధర్మములు గావు. అవి యాపరమార్ధవస్తువును సూచింగను గాని చెప్పలేవు. నిర్విశేషమగు వస్తువునకు విశేషణము లుండనీలు లేదు. చిదాత్మకశబ్దము విషయి కేవల జ్ఞాన స్వరూపమని యథావస్తుస్థితిని మాత్రము బోధించు చున్నది.

చిదాత్మకే యను శబ్దమున కర్థము.

ఇటుల అత్యంత విరుద్ధస్వభావులగు విషయ విషయులు 'యుష్మదస్మత్ప్రత్యయ గోచరయోః' అను ద్వంద్వ సమాసముచే వర్ణింపబడుచున్నారు. ఈద్వంద్వసమాసమును యుష్మత్ప్రత్యయగోచరః అస్మత్ప్రత్యయ గోచరః అని విడదీసి యర్థసమన్వయము చేయులగును. విషయియగు ఆత్మ అస్మత్ప్రత్యయ గోచర మనియు విషయమగు అనాత్మ యుష్మత్ప్రత్యయ గోచర మనియు నిచట అపూర్వపదములచే వర్ణింపబడుచున్నారు.

అస్మత్ప్రత్యయ గోచర శబ్దార్థము

విషయస్యతద్ధర్మాణాంచాధ్యాసస్తద్విపర్యయేణ విషయిణ స్తద్ధర్మా

అస్మత్ప్రత్యయ గోచర శబ్దార్థము

అస్మత్ప్రత్యయగోచరః యనుపదమునందు అస్మత్ అనునది ప్రాతిపదికము. 'అర్థవదధాతురప్రత్యయః ప్రాతిపదికమ్' అనగా ధాతువుకంటె భిన్నము ప్రత్యయము కంటె భిన్నమునయి అర్థవంతమగు శబ్దస్వరూపము ప్రాతిపదికము. ప్రత్యయమనే ప్రసిద్ధమగు జ్ఞానము. గోచరమన స్ఫురించు అర్థము. అస్మత్ప్రత్యయగోచరము అన అస్మత్ అను పదమును వినినప్పుడు గలుగుజ్ఞానమునందు విషయమగునది యనియర్థము. ఇది యేసర్వసాక్షియగు విషయి లేక యాత్మ. ఆత్మ అస్మత్ అనుపదమునకర్థముగాక ఆపదముయొక్క యర్థముచే సూచింపబడుచున్నది. గ్రంథారంభమున భాష్యకారులు సర్వసాధారణమగు ఆత్మశబ్దమును వాడక నద్దానిం జెప్పుటకు విషయియను నొకయసాధారణపదమును వాడుటయేగాక అస్మత్ప్రత్యయగోచరః యను నొక విలక్షణస్వరూపనిరూపణముం గూడ జేసిరి. ఇందుకు కారణమేమన; ఆత్మశబ్దమునకు మతాంతరు లనేకవిధముల వ్యాఖ్యానముం జేసిరి. దేహ మాత్మయను వారు కొందఱు; ఇంద్రియము లాత్మయనువారు కొందఱు; మనస్సాత్మయను వారన్యులు; ప్రాణమాత్మయనువారితరులు. ఇట్లుమతాంతరుల కువ్యాఖ్యలచే మూర్ఛితమగు ఆత్మశబ్దార్థము శ్రుత్యభిప్రేతమగు అర్థమునీయదని బోధించుటకిట్టిప్రత్యేకపదముల భాష్యకారులు వాడిరి

ణాం చ విషయేఽధ్యాసో మిథ్యేతి భవితుం యుక్తమ్ ।

యుష్మత్ప్రత్యయ గోచరశబ్దార్థము

అనాత్మస్వరూపము విషయమంతయు యుష్మత్ప్రత్యయ గోచరముగ నిరూపింపబడుచున్నది. ఈశబ్దమునకుగూడ నస్మత్ప్రత్యయగోచరపదము వలెనే యర్థసమన్వయము చేయవలెను. ఈశబ్దము జీవునిగూడ చెప్పుచున్నది. జీవుడు కర్తృత్వము భోక్తృత్వము ప్రమాతృత్వము మొదలగుధర్మముల గలిగియున్నాడు. క్రియాచరణమున కవసరమగు సాధనములు, క్రియాఫలరూపమగు భోగ్యజాతములుగూడ నతనితోపాటు విషయములగుచున్నవి. ఇటుల అనాత్మస్వరూపములగు భోక్తృ భోగ్య భోగసాధనములన్నియు విషయకక్ష్యలోచేరి 'యుష్మత్ప్రత్యయ గోచర' శబ్దవాచ్యములగుచున్నవి. ఆత్మ విషయి శబ్దముచేతను తదితరమంతయు విషయశబ్దముచేతను బోధింపబడుచున్నవి. లోకమున ఆత్మ అనాత్మయని రెండువిభాగములు మాత్రము గలవు. ఆత్మ విషయి; అనాత్మ విషయము. ఆత్మ అస్మత్ప్రత్యయగోచరము గాని అస్మత్ప్రియము కాదు. విషయము యుష్మత్ప్రత్యయగోచరము గాని యుష్మత్ప్రియము కాదు; ఆత్మ ఏకమేవాద్వితీయము; అనాత్మ నానాస్వరూపము. ఈవిధముగ విభిన్నములగు ఆత్మానాత్మలు రెండును విషయివిషయశబ్దములచే నిర్దేశింపబడి అస్మత్ప్రత్యయ గోచరము యుష్మత్ప్రత్యయగోచరమను సర్వధర్మవ్యాపకమగు రెండువిలక్షణశబ్దములచే నిరూపింపబడుచున్నవి. ఇదియే

శ్రుత్యభిప్రేతార్థమని భాష్యకారతాత్పర్యము. ఇకముందు వాడబడు ఆత్మానాత్మశబ్దము లస్మత్ప్రత్యయగోచరము యుష్మత్ప్రత్యయగోచరమునను నీ రెండుపదములుచే నిరూపింపబడిన యర్థమునందు మాత్రమే వాడబడుచున్నట్లు గ్రహింపతగును.

అది కానిదానిని దానినిగాదలంచుట అధ్యాస, అనబడును.

అధ్యాసమిథ్యా శబ్దములు

రజతము కాని శుక్తిని చూచి రజత మనుకొనుట అధ్యాస మందురు. దానియందు లేనిధర్మముల నద్దానియం దారోపించుట యని అధ్యాస శబ్దార్థము. అధ్యాసము భ్రమమూలకము. అదిగూడ జ్ఞానమే గాని యథార్థజ్ఞానము కాదు. చూచునది నిజముగా శుక్తి అయినను దాని యథార్థభావమును గ్రహింపలేక దానికిని రజతమునకునుగల నైగనిగ్యము మొదలగు నేదోయొక ధర్మసామ్యముచే అది రజతమని భ్రమజెందుచున్నాము. యథార్థముగ నున్న వస్తువునకును భ్రాంతిమూలకమగు వస్తువునకు నేదోయొక ధర్మసామ్యము లేనిది యిట్టి భ్రాంతి సంభవింపనేరదు. శుక్తినిజూచి రజతమని భ్రాంతిచెందుదుము గాని బొగ్గును చూచి యాభ్రమ చెందము. అత్యంతము విలక్షణములగు వస్తువుల కధ్యాస మసంభవము. లేనిది యున్నటుల తలంచు జ్ఞానము మిథ్యాజ్ఞానమనబడును. మిథ్యాశబ్దమిచట ఆభావార్థమున వాడబడుచున్నవి.

సమాధానమ్ — తథాప్యన్యోఽన్యస్మిన్నన్యోన్యాత్మకతా

అత్యంతవిరుద్ధ స్వభావములుగల విషయవిషయములలో నొకదానిని జూచి మఱియొకటియని భ్రమపడుటకు తగుకారణము లేదు. వానికి యన్యోన్య మధ్యాసము సంభవము గానపుడు వానిధర్మములకు గూడ నధ్యాసము సంభవముగాదు. ఇట్లగుటంజేసి అస్మత్ప్రత్యయ గోచరమును జ్ఞానాత్మకమునగు విషయియందు యుష్మత్ప్రత్యయగోచరమగు విషయమునకును దానిధర్మములకును అధ్యాసము గలుగ నేరదు. ఇట్లే విపర్యయముచే విషయమునందు విషయియొక్కయు దాని ధర్మములయొక్కయు నధ్యాసముగూడ శక్యముగాదు. కనుక నీరెండువిధములగు నధ్యాసలు లేవనుటయే యుక్తము.

విషయివిషయములకధ్యాసమసంభవము.

విషయివిషయశబ్దబోధితములగు ఆత్మానాత్మలు వాని ధర్మములుగూడ నన్యోన్యము తాదాత్మ్యమును బొందుటకు శక్యముగానంత విరుద్ధస్వభావములు గలవగుటంజేసి వానికి యన్యోన్యాధ్యాస మిసుమంతయు సంభవముగాదు గనుక జీవ బ్రహ్మముల యైక్యమును గూర్చివిచారించు నీగ్రన్థ మనారంభణీయ మగుచున్నదియని యాక్షేపభాష్యముయొక్క తాత్పర్యము]

అయినను [అన్యోన్యాధ్యాస మసంభవమనుటకు గారణమేమి? అట్టియధ్యాసము గలుగకపోవుటచేతనా? లేక కలిగినను, తెలి

మనో౽న్యధర్మాంశ్చాధ్యస్యేతరేతరావివేకేనాత్యన్తవివిక్తయోర్ధర్మ యుబడకపోవుటచేతనా? ఆధ్యాసములోకమునందు ప్రత్యక్షముగ కాన్పించుచున్నది. ఎట్లన!] విషయివిషయముల నెండింటిని వానివాని ధర్మములనుగూడ నొకదానియందు మఱి సమాధానము యొకదాని నధ్యస్తము చేయుటచే నొకదానినుండి మఱియొకదానిని ప్రత్యేకించుటకు చేతనగుటలేదు. సత్యమును అనృతమును జోడించుటచేత నేను, ఇది, ఇది నేను, ఇదినాది యను లోకవ్యవహారము స్వభావసిద్ధముగా నేర్పడుచున్నది. [శుద్ధచైతన్యాత్మకమగు విషయియం దహంకారము నధ్యస్తముచేయుచున్నాము. అహంకారము యుష్మత్ప్రత్యయగోచరమగు విషయము. అనాత్మస్వరూపము. అది మనకు బుద్ధిగోచరమై ఇదం–ఇదియను శబ్దముచే చెప్పబడుచున్నది. నేను కర్తను భోక్తను అను సుప్రసిద్ధములగు ప్రయోగములయం దనాత్మవిషయములగు కర్తృత్వభోక్తృత్వాదులు సర్వధర్మవిహీనమగు నాత్మయం దారోపింపబడుచున్నవి. నేను జబ్బుగానున్నాను, మరణించుచున్నాను అను ప్రయోగములయం దనారోగ్యము మరణము మొదలగు దేహధర్మము లాత్మయం దారోపింపబడుచున్నవి. 'నేను' 'ఇది' యనుప్రయోగములం దాత్మధర్మము శరీరమునం దధ్యస్తమగుచున్నది. ఇట్లు ధర్మధర్ముల యన్యోన్యాధ్యాసమువలన (1) నేను, (2) ఇది, (3) ఇది నేను

ధర్మిణోర్మిథ్యాజ్ఞాననిమిత్తస్సత్యానృతే మిథునీకృత్యాహమిదం

సత్యానృతమిథునీకరణము.

(4) ఇదినాదియును చతుర్విధాత్మకమగు వ్యవహారము సుప్రసిద్ధముగ లోకమునందు కాన్పించుచున్నది. ఆత్మ శుద్ధచైతన్యము సత్యము. ఇదంశబ్దవాచ్యమగు నహంమమాదులన్నవో అనాత్మస్వరూపములు అనృతములు. సత్యము అనృతము అత్యంతము భిన్నములు. అయినను వానినొకదాని మఱియొకదాని యందధ్యస్తముచేసి ఒకదానినుండి మఱియొకదానిని ప్రత్యేకించుటకు చేతగాక వానివాని ధర్మముల జోడించి భ్రమజెందుచున్నాము. అజ్ఞానమే యిందుకు కారణము. అయ్యది మన బుద్ధుల సహజముగ నావరించియున్నది. దానిచే ఆత్మానాత్మల యథార్థస్వరూపమును గ్రహింపలేకున్నాము. యథార్థమును గ్రహింపలేకుండుట యావరణమనబడుచున్నది. అజ్ఞానమను ఆవరణకారణముచేత ఆత్మానాత్మల యథార్థస్వరూపము తెలియరాకున్నది. అంతియకాక, ఆత్మను అనాత్మగాను అనాత్మ నాత్మగను గూడ దలంచుచున్నాము. ఇట్టి యన్యథాగ్రహణము విక్షేపమనబడుచున్నది. శుక్తిని శుక్తిగా గ్రహింపలేకుండుట యావరణఫలము. రజతముగ గ్రహించుట విక్షేపఫలము. అజ్ఞానమే అన్యథాగ్రహణరూపమగు విక్షేపాకారమును బొంది వివిధములగు భ్రమరూపముల పరిణమించుచున్నది. సత్యానృతములయొక్కయు వాని ధర్మములయొక్కయు నన్యోన్యారోపణమే యధ్యాసయనబడుచున్నది.

షమేదమితి నైసర్గికోఽయం లోకవ్యవహారః ।

లక్షణమ్ - ఆహ కోఽయమధ్యాసో నామేతి?। ఉచ్యతే స్మృతి

ఇట్టి యధ్యాసము సృష్ట్యాదినుండియు లోకవ్యవహారమునం దనుభవసిద్ధముగ కాన్పించుచున్నది. సత్యానృతముల కన్యోన్యాధ్యాసము స్పష్టముగ కాన్పించుచుండ, విరుద్ధస్వభావములగు ఆత్మానాత్మల కధ్యాస మెట్లుసంభవింపగల దని వితర్కించుట నిరర్థకము అని సమాధానభాష్య తాత్పర్యము.]

అ॥ ఇట్లు సుప్రసిద్ధమును అనాదియు నగునధ్యాసలక్షణమును వాదకథనరూపమున నిరూపించుచున్నారు. శ్రోతల బుద్ధినాకర్షించి విషయోన్ముఖము చేయుటకై ప్రశ్నప్రతివచనరూపమున వ్యాఖ్యానము వ్రాయువిధానమును వాదకథన మందురు. ఈవిధానము శాస్త్రములయందు పరిపాటిగ కాన్పించుచున్నది. భాష్యకారుల కీవిధాన మెక్కుడు ప్రియమయినటుల నున్నది.

(1)సుప్రసిద్ధము అనాదియు నగునీయధ్యాసలక్షణమేమి? (2) విషయినిగూర్చి యీ యధ్యాసము సంభవించునా?

సమాధానము చెప్పుచున్నాము. పూర్వముచూచిన యొకవస్తువుయొక్క స్మృతిరూపసదృశమగు రూపము మఱియొకదానియం దవభాసించుట యధ్యాసమనబడును[పూర్వము లక్షణము. చూచినట్టియు, ప్రకృతమున జ్ఞాపకమునకు వచ్చినట్టియు రజతము మొదలగు నొకవస్తువుయొక్క రూపము

రూపః పరత్ర పూర్వదృష్టావభాసః ।

శుక్తి మొదలగు నేదోయొకటియొక వస్తువునం దవభాసించుట యధ్యాసమనంబడును. ఒకవస్తువుభాసించుట భాసనమనబడును. భాసనమనగా బుద్ధికి గోచరించుట. శుక్తియందు రజతము భాసించుచున్నది. భాసించు పదార్థము భాసించుస్థలమున **అవభాసము** యథార్థముగనుండ నవసరము లేదు. శుక్తియందు యథార్థముగ రజతము లేకున్నను ఉన్నటుల భాసించుచున్నది. చూపరులమనస్సు స్పందించుటచే గలుగు ఫలము భాసనము. యథార్థజ్ఞానముచే నీభాసన మంతమొందుచుండుటచే నది యవభాసన మనబడుచున్నది. లేకున్నను-ఉన్నటుల అవభాసించు రజతము దగ్గఱకుపోయి జూచినపు డదృశ్యమగుచున్నది. రజ్జువునందుకాన్పించు సర్పము, ఎండమావులయందలి నీరు, కాలుచున్న ఊదువత్తి త్రిప్పునప్పుడు కాన్పించు వివిధాకారములు, స్ఫటికమునందలి జపాకుసుమారుణిమము మొదలగునవి యన్నియు నిట్టియవభాసనములు. అవి మిథ్యామాత్రములు భ్రమకల్పితజ్ఞానములు.

అంతకుపూర్వము రజతము నెఱుంగనివానికి శుక్తియందు రజత మవభాసింపనేరదు. రజత మవభాసించు సమయమున శుక్తికయందు రజతము లేదు. కనుక **పూర్వదృష్టః** పూర్వము జూచిన రజతమునే జూచుట యసంభవము. నిజమగు రజతమును పూర్వమొకడు చూచెను. అపుడద్దాని నైగనిగ్యాదిరూపమును గ్రహించెను. ఆ

రూపము బుద్ధిగతమైయున్నది. కొంతకాలము తరువాత దూరమునుండి యొకముత్యపుచిప్పను జూచెను. దృష్టిదోషముచేతగాని అస్పష్టత్వాది మఱియొక కారణముచేతగాని యద్దానియథార్థస్వరూపమును గ్రహింపలేకపోయెను, కాని దాని నైగనిగ్యము మాత్రము దూరమునుంచి ప్రకాశించుచు కాన్పించుచున్నది. అపుడు పూర్వముచూచి బుద్ధిగతమైయున్న యథార్థరజతముయొక్క నైగనిగ్యము స్మృతికి వచ్చినది. పూర్వము చూచి బుద్ధిగతమై, సమయాంతరమున జ్ఞాపకము వచ్చుటచే నది స్మృతిరూపమనబడుచున్నది. స్మృతికి వచ్చిన రూపము స్మృతిరూపము. స్మృతియే దాని రూపము. స్మృతికాలమున నావస్తువ యెదుటలేదు. కొంత కాలముక్రిందట దేవదత్తుని కాశీనగరమున చూచితిమి. కొంత కాలముతరువాత మరియొక స్థలమున ప్రసంగవశమున నాతని పూర్వపు కాశీస్వరూపము జ్ఞాపకమునకు వచ్చినది. ఇది స్మృతిరూపము. అతనే తిరిగి మరియొక చోట కాన్పించినపుడు పూర్వము చూచినవాడితడే యని యాతని గుర్తించుదుము. ఇట్టిజ్ఞానము స్మృతిజ్ఞానము కాదు. అభిజ్ఞ యనబడును. పూర్వముచూచుట, సమయాంతరమున స్థలాంతరమునపూర్వదృష్టవస్తువు యెదుట లేకుండుట, ప్రసంగవశమున నా వస్తువ జ్ఞాపకమునకు వచ్చుట, ఇది స్మృతిలక్షణము. పూర్వదృష్టవస్తువు యెదుటనున్నపుడు గుర్తించుట అభిజ్ఞలక్షణము.

నైగనిగ్యము స్మృతికి వచ్చినది. స్మృతికివచ్చిన రజత నైగనిగ్యమును బోలిన నైగనిగ్యమే ప్రకృతమున కాన్పించుచున్నది. అపుడిచట రజతమున్నదను జ్ఞానము గలుగుచున్నది. "ఇది రజతము" అని చెప్పును. శుక్తిని జూచుచున్నాడు. కాని యది శుక్తియను జ్ఞానములేదు. (1) పూర్వము రజతమును జూచి దాని నైగనిగ్యాది ధర్మములు బుద్ధిగతమైయుండుట. (2) కొంత కాలమైన తరువాత నట్టినైగనిగ్యరూపధర్మసామ్యముగల శుక్తికను దూరమునుండి అస్పష్టముగ చూచుటచే దాని యథార్థస్వరూపము గ్రహింపలేకుండుట. (3) దూరమునుండి అస్పష్టముగ కాన్పించుచున్న శుక్తికయొక్క నైగనిగ్య ధర్మము కంటికి భాసించుట. (4) ఈనైగనిగ్యధర్మసామ్యముచే పూర్వముజూచిన రజతరూపము స్మృతికివచ్చి ఆరూపమునంటి రూపమిచ్చట నున్నదియని తలంచుట. (5) అపుడు ఇది రజత మనుకొనుట; ఈవిధముగ రజతము లేనిశుక్తియందు రజతము నధ్యస్తముచేయుచున్నాడు. నిజముగా నచట రజతము లేదు. అది భ్రాంతిమాత్రము. దగ్గఱకుబోయి జూచినపుడు రజతము కాన్పించుటలేదు. శుక్తికమాత్రము కాన్పించుచున్నది. రజతభ్రాంతి పోవుచున్నది. శుక్తికయే రజతమువలె నవభాసించు చున్నదియని భ్రాంతిజ్ఞానమును వెలిబుచ్చుచున్నాడు. కనుక నీ రజత భ్రాంతిజ్ఞానము చూపరుల దృష్టిదోషమువలన సంభవించుచున్నదిగాని శుక్తియందలి యేవిధ

స్మృతిరూపః

మగు మార్పువలన గలిగినదిగాదు. భ్రాంతికి పూర్వము, భ్రాంతిసమయమున భ్రాంతి తొలగిన తరువాతగూడ నేమార్పులేక స్వస్వరూపముతో శుక్తికయె భాసించుచున్నది, అధ్యాసము చూపరుల బుద్ధిదోషకల్పితముగాని వస్తునిమిత్తముగాదు.

శుక్తిక యథార్థము. దానియందవభాసించు రజతనయథార్థము, బుద్ధికల్పితము. శుక్తియనునది లేనిచో రజతమవభాసింపనేరదు. కనుక స్వయముగ నిర్వ్యా (పరత్ర) పారముగనున్నను శుక్తిక రజతావభాసమునకు కారణమగుచున్నది. సత్యమగు నేవస్తువునం దసత్య మధ్యాసముచేయబడునో అది యధిష్ఠానమనబడును. అధిష్ఠానకారణములేక భ్రాంతిగలుగదు. అధిష్ఠానములేని భ్రాంతి యసంభవము. శుక్తియందు రజతములేకనే, యున్నట్లవభాసించుచున్నది. కనుక భాసనమునకు సత్యత్వము నియతముకాదు. భాసమానమగు వస్తువులన్నియు నియతముగ సత్యములుగావు. భాసమానమగు భ్రాంతిజ్ఞానముగూడ జ్ఞానమేయగుచున్నది. చీకటిలో రజ్జువును జూచి సర్పమని భ్రాంతిజెంది భయకంపితులమగుచున్నాము, శరీరము చెమటపట్టుచున్నది. రజ్జువని దెలిసిన కొంతకాలమువఱకుగూడ నీభయముపోదు. రజ్జువునందలి సర్పభ్రాంతి అయథార్థజ్ఞానము, రజ్జువను జ్ఞానము యథార్థజ్ఞానము. పూర్వముచూచిన యొకవస్తువుయొక్క

తం కేచిదన్యత్రాన్యధర్మాధ్యాస ఇతి వదంతి। కేచిత్తు యత్ర యదధ్యాసస్తద్వివేకాగ్రహనిబంధనో భ్రమ ఇతి। అన్యే తు యత్ర

స్మృతిరూపమున బోలురూపము మఱియొకచోట నవభాసించుట అధ్యాసమని సంపూర్ణమగు నధ్యాసలక్షణము సంపన్నమగుచున్నది.]

అ॥ ఇట్లవధారితమగు లక్షణమునకును మతాంతరుల లక్షణములకును గలసామ్యమును వివరించుచున్నారు.

మతాంతరుల అధ్యాసలక్షణము.

మరియొక స్థలమునందున్న శుక్తిక మొదలగు వానియందు రజతాది యితరవస్తుధర్మముల నారోపించుట అధ్యాసమని కొందరందురు. [రజతాదులు మఱియొకస్థలమున నున్నవి. అవి మనయెదుట నున్నటుల తలంచుదుము. దృష్టిదోషము మొదలగు కారణాంతరములచేత నెదుటనున్న శుక్తి ధర్మమునకును దూరముననున్న రజతధర్మమునకును తాదాత్మ్యమును కల్పించుదుము. ఇట్టితాదాత్మ్యజ్ఞాన మధ్యాసమని వీరి మతము. వీరలు అన్యథాఖ్యాతివాదులు. వీరలలో మఱి కొందరు, శుక్తి బాహ్యవస్తువు, రజతజ్ఞాన మాంతరము, అంతరమగు రజతజ్ఞానము బాహ్యమున నున్నటుల భాసించుచున్నది యని దలంతురు. వీరాత్మఖ్యాతివాదు లనబడుదురు.] శుక్తిక మొదలగు నేవస్తువునందు రజతము మొదలగు నితర వస్తువుయొక్క ధర్మము నారోపించుచున్నామో యా రెండింటి ధర్మములను బ్రత్యేకించుటకు చేతకానందున గలుగు భ్రమ.

యదధ్యాసస్తస్యైవ విపరీతధర్మత్వకల్పనామాచక్షత ఇతి । సర్వథాపిత్వన్యస్యాన్యధర్మావభాసతాం న వ్యభిచరతి । తథాచ లోకేఽ

జ్ఞాన మధ్యాసయని కొందరు. [శుక్తికయందు రజతాధ్యాసము లోకప్రసిద్ధము. ఈశుక్తిరజతములకును వానిజ్ఞానములకును దృష్టిదోషము మొదలగు కారణములవలన భేదమును గ్రహింపలేకున్నాము. అందుచే నిది రజతమను వ్యవహారము సంభవించుచున్నది. ఇటుల దలంచువా రఖ్యాతివాదు లనబడుదురు.] ఏశుక్తికాదులయందు ఏరజతాదుల నధ్యస్తము చేయుచున్నామో అట్టిశుక్తికకు రజతత్వాది మఱియొకధర్మమును కల్పించుట అధ్యాసమని మఱికొందరనుచున్నారు. [శుక్తి అధిష్ఠానము. దానియం దెంతమాత్రము లేని విపరీతధర్మమును కల్పించుట అధ్యాసమని తలంచువారు శూన్యవాదులు.] ఇట్లు అధ్యాసలక్షణము నెన్నివిధముల బ్రదర్శించినను, నొకదానియందు మఱి ఒకదాని ధర్మముల యవభాసన మధ్యాసమను లక్షణసామ్య మన్నిటియందును కాన్పించుచున్నది. యథార్థమగు శుక్తికయే రజతమువలె నవభాసించుటయు చంద్రుడొక్కడేయయ్యు ద్వితీయచంద్రునితో గూడుకొని యున్నట్లు కాన్పించుటయు లోకమునం దనుభవసిద్ధము.

[ఇచట మతాన్తరనిరూపితములగు నధ్యాసలక్షణముల భాష్యకారుల లక్షణమునందలి. పరత్రి, స్మృతిరూపః పూర్వదృష్టః అనునీమూడుపదములు కాన్పించుటలేదు. పరత్ర

సుభవః శుక్తికాహి రజతవదవభాసతే ఏకశ్చంద్రః సద్వితీయవదితి ।

అధ్యాసలక్షణములసామ్యము

యనుశబ్దము లేనిచో భ్రమకాధారమగు నధిష్ఠానము చెప్పబడదు. స్మృతిరూపశబ్దము లేనియెడల పూర్వముజూచిన రజతమునందు గూడ నీలణక్షము పట్టుచు. పూర్వదృష్ట పదము లేనిచో పూర్వము చూడనిరజతముయొక్క యధ్యాసము సంభవము కాదు. మతాంతరుల లక్షణసౌష్టవ మోల్లున్నను. 'అన్యస్య అన్యథా౽వభాసః' ఒకదానియందు మఱియొకదాని ధర్మము నధ్యస్తము చేయుటయను విషయ మన్నిలక్షణములకు సమానము. ఇట్టిసమానలక్షణము లోకానుభవసిద్ధమనుటకు శుక్తి రజతము, జబ్బుకంటివానికి నగపడు ద్వితీయచంద్రుడు నుదాహరణములుగ జేకొనబడినవి. శుక్తిరజతోదాహరణము విషయియందు విషయమగు నహంకారాధ్యాసమును జూపుచున్నది. విషయియే భ్రాంతదృష్టులకు జీవరూపమున నవభాసించుచున్నాడని ద్వితీయచంద్రదృష్టాంతము చూపుచున్నది.]

ఆ॥ 'కోఽయమధ్యాసో నామేతి' యను వాక్యమునందలి 'కః' యను శబ్దమునకు, అధ్యాసలక్షణమేమి? అట్టి లక్షణము విషయినిగూర్చి సంభవమగునా?' అని రెండర్థములు జెప్పబడినవి. అందులో మొదటిదియగు లక్షణము నిరూపింప

సంభావనా । కథం పునః ప్రత్యగాత్మన్యవిషయే ఽధ్యాసో విషయతద్ధర్మాణాం ? సర్వోహి పురోఽవస్థితే విషయే విషయాంతరమధ్యస్యతి । యుష్మత్ప్రత్యయాపేతస్య చ ప్రత్యగాత్మనో విషయత్వం బ్రవీషి ।

బడినది. రెండవయర్థమును తరువాతగ్రంథమున వివరించుచున్నారు.

విషయముగాని ప్రత్యగాత్మయందు విషయముయొక్కయు దానిధర్మములయొక్కయు నధ్యాసమెట్లు సంభవించును? [ప్రత్యగాత్మ యింద్రియముల కగోచరము, అప్రత్యక్షము ఎవరికి తెలియనిది. మనకు దూరమున నున్నట్లున్నది. శుక్తి కనుపడనంత దూరమున నుండి ప్రత్యక్షముగాకయున్నను ప్రత్యక్షముగనుండి స్పష్టముగ దెలియుచున్నను రజతాధ్యాస మద్దానియందు సంభవముగాదు.] ఎదుటనున్న యొకవిషయమునందు మఱియొక విషయము

విషయియంద
ధ్యాసలక్షణ
సమన్వయము

నధ్యస్తముచేయుదుము. ప్రత్యగాత్మ యుష్మత్ప్రత్యయగోచరముకంటె భిన్నము అనగా విషయముకంటె నన్యమని మీరే యనుచున్నారుగదా! [అధ్యాసము రెండువిషయములున్నపుడు సంభవించును. తదితరములు విషయములైనను ప్రత్యగాత్మ విషయి గాని విషయముగాదు. విషయికిని విషయమునకు నధ్యాసమేవిధమున సంభవింపగలదు? ఒకవేళ ఆత్మ స్వయంప్రకాశమైనను విషయము కావచ్చునన్న

ఉచ్యతే । న తావదయమేకాంతేనావిషయః - అస్మత్ప్రత్యయ
విషయత్వాత్, అపరోక్షత్వాచ్చ ప్రత్యగాత్మప్రసిద్ధేః । నచాయ
మస్తి నియమః పురోవస్థిత ఏవ విషయే విషయాంతరమధ్యసి
తవ్యమితి । అప్రత్యక్షేఽపి హ్యాకాశే బాలాస్తలమలినతాద్యధ్య

యుందురుగాక. అయినను అది స్వయముగా దెలియబడుట
లేదు. దానిని దెలిసికొను మార్గాంతరము లేదు కనుక విషయి
అధ్యాసవిషయము కానేరదని ప్రశ్న భావము]

విషయి విషయము గూడనగుచున్నది

విషయియగు ఆత్మ యెల్లప్పుడును విషయము
గానేగదను నియమము లేదు. అతడస్మత్ప్రత్యయమునకు
విషయమగుచున్నాడు. [ఘటము పటము
మొదలగునవి కేవలము విషయములు
ఆత్మ అస్మత్ప్రత్యముచే దెలియబడుచు
న్నదానికి విషయమగుచున్నాడు. అతని సాక్షి స్వరూ
పమును జెప్పవలసి వచ్చినపు డతని విషయిత్వమును
ప్రత్యేకించి విషయియని చెప్పుచున్నాము] అపరోక్ష
ముగ నున్నాడు. [అతడు దూరమున లేడు. హృదయ
కుహరమున నతని దెలిసికొనదగును. అతడు] ప్రత్యగాత్మయని
సుప్రసిద్ధుడు. [అహంశబ్దముచే నతని సర్వజనము దెలిసి
కొనుచున్నారు. వేషమును ధరించిన గోపాలుడు హరిశ్చంద్రు
డైనట్లు స్వీయములుగాని కొన్ని యితరధర్మములతో నున్నట్లు
ప్రకాశించుచున్న ప్రత్యగాత్మయే అహంశబ్దవాచ్యుడగుచు
న్నాడు. మఱియు] ఎదుటనున్న విషయమునందు మాత్రమే

స్యంతి । ఏవమవిరుద్ధః ప్రత్యగాత్మన్యప్యనాత్మాధ్యాసః. తమేతమేవంలక్షణమధ్యాసం పండితా అవిద్యేతి మన్యంతే । తద్వివేకేన చ వస్తుస్వరూపావధారణం విద్యామాహుః । తత్రైవంసతి యత్ర యదధ్యాసస్తత్కృతేన దోషేణగుణేనవాఽణుమాత్రేణాపి

మఱియొకవిషయము నధ్యాస్యముచేయదగునను నియమము లేదు. అప్రత్యక్షమగు నాకాశమునం దజ్ఞులు తలమలినాదిరూపములు నారోపించుచున్నారు. [ఆకాశమింద్రియముల కగోచరము. కాని దానియందు శ్యామలధావళ్యాదివర్ణము లున్నట్లు తలంచుచున్నాము. అనుభూతముగాని విషయమునం దనుభూతమగు విషయము నధ్యాసముచేయుట యసంభవము గాదు.] ప్రత్యగాత్మయం దనాత్మ నిటుల నధ్యాసముచేయుట విరుద్ధముగాదు. ఇట్టిలక్షణముచే నొప్పారుచున్న యధ్యాసము నవిద్య యని పండితులు దలంచుచున్నారు. దానినుండి వస్తుస్వరూపమును విడదీసి నిర్ధారణచేయతగును. ఇట్లు విడదీయుట విద్యయనుచున్నారు. [ఆత్మయొక్క యథార్థస్వరూపజ్ఞానము విద్య, ఆత్మయం దజ్ఞానముచే నధ్యస్తమగు అనాత్మభావము నశించినపు డాత్మజ్ఞానము గలుగును. ధరించిన నూతనవేషము నవతల పెట్టినపుడు యథార్థస్వరూపము భాసించును. విద్యచే నవిద్య నశించును.] విషయ్యయందు విషయాధ్యాసమిటుల శక్యమగుచుండ దేనియందేది యధ్యస్తమగుచున్నదో అయ్యది యద్దాని గుణదోషములచే నణుమాత్రముగూడ సంస్పృష్టము

విద్య అవిద్యానాశకము.

షేన న సంబధ్యతే ।

సద్భావః - తమేతమవిద్యాఖ్యమాత్మానాత్మనోరితరేతరాధ్యాసం పురస్కృత్య సర్వే ప్రమాణప్రమేయవ్యవహారా లౌకికా

గాదు. (ఆత్మ సత్యము. దానియందధ్యస్తమగుచున్న అనాత్మభావము చూపరుల, బుద్ధి దోషకల్పితము అసత్యము. త్రాటియందధ్యస్తమగు సర్పము బుద్ధికల్పితముగాని యథార్థముగాదు. ఉన్నదని భావింపబడుచున్న సర్పముయొక్క విషకార్యాదులచే నధిష్ఠానమగు త్రాడు సంస్పృష్టము గానట్టుల నధ్యస్తమగు ననాత్మధర్మముచే నధిష్ఠానమగు నాత్మ సంస్పృష్టముగానేరదు.)

ఆత్మ అధ్యస్తగుణ దోషములచే నసంస్పృష్టము.

అ॥ అధ్యాసముయొక్క లక్షణసంభావనములు ప్రదర్శింపబడినవి. ఇకదాని సద్భావము ప్రదర్శింపబడుచున్నది.

ఆక్షేపణసమాధానభాష్యములయందుదాహరింప బడియవిద్యయని ప్రసిద్ధిగాంచిన ఆత్మానాత్మల అన్యోన్యాధ్యాసము నాధారము చేసికొని కర్మశాస్త్ర మోక్షశాస్త్రసంబంధములు ప్రమాణప్రమేయరూపములగు సర్వవ్యవహారములు ప్రవర్తించుచున్నవి. [ప్రపంచమునందలి విషయములన్నియు శబ్దస్పర్శరూపరసగంధములను నైదుభాగములుగానున్నవి. వీనిని క్రమముగా శ్రవణము, త్వక్కు, చక్షుస్సు, రసనము, ఘ్రాణమను నైదు జ్ఞానేంద్రియములద్వారా దెలిసికొనుచున్నాము. జ్ఞానసాధన

సద్భావము

వైదికాశ్చ ప్రవృత్తాః । సర్వాణి చ శాస్త్రాణి విధిప్రతిషేధ మోక్షపరాణి ।

పూ. పక్షి- కథం పునరవిద్యావద్విషయాణి ప్రత్యక్షాదీని ప్రమాణాని శాస్త్రాణిచేతి ?।

ములగుటచే నీయయిదును ప్రమాణము లనబడుచున్నవి. వానిచే దెలియబడు శబ్దాదివిషయములు ప్రమేయములు. మఱియు] 'అహరహః సంధ్యాముపాసీత' యను మొదలగు కర్తవ్యములను నియమించు విధిశాస్త్రము, 'నపరదారాన్ గచ్ఛేత్' అను మొదలగు నకార్యకరణమును త్రోసిబుచ్చు నిషేధశాస్త్రము మోక్షశాస్త్రముగూడ నీయధ్యాసమును బురస్కరించికొనియే ప్రవర్తించుచున్నవి. [కర్తవ్యమును శాసించు వేదములు శాస్త్రములు లౌకికవైదికరూపమగు సమస్తవ్యవహారజాతము మోక్షము నుపదేశించు వేదాంత గూడ నధ్యాసమూలకము లగుచున్నవి]

పూ. ప॥ [సర్వప్రమాణములు విద్యకు అనగాజ్ఞానమునకు సాధనములగుచున్నవి. జ్ఞానము ప్రమాణమువలన గల్గుచున్నది. జ్ఞానము అజ్ఞానమునకు విరోధి. శాస్త్రములవిద్యావంతునిగూర్చి చెప్పబడినచో ప్రమాణములుగానేరవు. పురుషుని హితమును బోధించుశాస్త్రములుగూడ నవిద్యావిరుద్ధములే యగుచున్నవి. కనుక] ప్రత్యక్షాది ప్రమాణములు శాస్త్రములుగూడ నవిద్యావంతునిగూర్చి జెప్పబడినవి యెట్లగును?

సిద్ధాంతీ - ఉచ్యతే । దేహేంద్రియాదిష్వహంమమాభిమాన రహితస్య ప్రమాతృత్వానుపపత్తౌ ప్రమాణప్రవృత్త్యనుపపత్తేః। న హీంద్రియాణ్యనుపాదాయ ప్రత్యక్షాదివ్యవహారస్సంభవతి । న చాధిష్ఠానమంతరేణేంద్రియాణాం వ్యాపారస్సంభవతి । న చానధ్య

సిద్ధాంతి- దేహేంద్రియములయందు 'నేను'నాదియను అభిమానము లేనివానియందు ప్రమాతృత్వము సంభవముగాదు. [శిరస్సు, అన్తఃకరణము, జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు సప్తధాతువులు చర్మము మొదలగువానితో గూడుకున్న పిండము దేహము. జ్ఞానేంద్రియాదిప్రమాణ సాధముల చేత విషయములను దెలిసికొనువాడు అనగా విజ్ఞానస్వరూపుడగు జీవుడు ప్రమాత; ఇంద్రియ సహాయముచే దెలిసికొనబడు విషయములు ప్రమేయములు ఇంద్రియసహాయముచే ప్రమేయముల దెలిసికొను ప్రమాతృభావము ప్రమాతృత్వము] ప్రమాతృత్వము లేనపుడు ప్రమాణములకు ప్రవృత్తి గలుగదు. ఇంద్రియములు వ్యవహరింపనిచో ప్రత్యక్షాది ప్రమాణము లుపయోగములుగావు [జాగరితమునందు ప్రమాతృప్రమాణములుగూడ వ్యవహరించుచున్నవి. స్వప్నము

ప్రమాణము లవిద్యా విషయములు

నందు ప్రమాతయు అంతఃకరణ ప్రమాణ మొక్కటియు మాత్రమే వ్యవహరించుచున్నవి ఈ రెండుసమయములయందును విషయజ్ఞానము కలుగుచున్నది. సుషుప్తియందు ప్రమాత జాగరూకుడుగానున్నను, ప్రమాణములన్నియు నుపరమావస్థయం

స్తాత్మభావేన దేహేన కశ్చిద్వ్యాప్రియతే। నచైతస్మిన్సర్వస్మిన్నసతి అసంగస్యాత్మనః ప్రమాతృత్వముపపద్యతే । న చ ప్రమాతృత్వమంతరేణ ప్రమాణ ప్రవృత్తిరస్తి । తస్మాదవిద్యావద్విషయాణ్యేవ ప్రత్యక్షాదీని ప్రమాణాని శాస్త్రాణిచేతి:

దుండుటచే విషయజ్ఞానము లేదు. నిద్రలేచి నిద్రలో నాకేమియు తెలియలేదు, అనియనుచున్నాము. దేహేంద్రియ సంఘాతమగు నధిష్ఠానములేనిచో నిన్ద్రియములకు వ్యవహారము సంభవముగాదు. శరీరమునం దాత్మభావము లేనివాడు వడును వ్యాపారమునందు ప్రవేశింపలేడు. [నేనుకర్తను, నేను చేయుచున్నాను అనునభిమానములేనివానికి లోకవ్యవహారము ఘటింపదు.] దేహేంద్రియములు వానియం దధ్యస్తమగు నహామభిమానము, తత్కృతమగు ప్రమాణప్రమాతృత్వములు లేనిస్థితియం దాత్మయసంగుడగుచున్నాడు, అసంగుడగు ఆత్మకు ప్రమాతృత్వము సంభవింపనేరదు. [దేహాదులయందహామభిమానము, దానివలన ప్రమాతృత్వము, దానికి సాధనములగు ప్రమాణములు వానికి అవసరమగు నింద్రియ ప్రవృత్తి ఇట్లు కారణపరంపర యేర్పడియున్నది. వీనియన్నిటికిని నహామభిమానము ముఖ్యకారణము. అహామభిమానమవిద్యాప్రాప్తము.] కనుక ప్రత్యక్షాది ప్రమాణములు శాస్త్రప్రమాణములుగూడ నవిద్యావంతునిగూర్చియే చెప్పుచున్నవి. అనగా నవిద్య నాధారముచేసికొనియే ప్రత్యక్షాది ప్రమాణములు వ్యవహారవంతము లగుచున్నవి.

పశ్వాదిభిశ్చావిశేషాత్. యథాహి పశ్వాదయశ్శబ్దాదిభిః శ్రోత్రాదీనాం సంబంధే సతి శబ్దాదివిజ్ఞానే ప్రతికూలే జాతే తతో నివర్తంతే. అనుకూలే చ ప్రవర్తంతే; యథా దండోద్యతకరం పురుషమభిముఖముపలభ్య "మాం హంతుమయమిచ్ఛ" తీతి పలాయితుమారభంతే, హరితతృణపూర్ణపాణిముపలభ్య తం ప్రత్యభిముఖీభవంతి; ఏవం పురుషా అపి వ్యుత్పన్నచిత్తాః క్రూరదృష్టీనా

అ॥ ఈయర్థమును లోకానుభవముచే బలపఱుచుచున్నారు.

వివ, [ప్రమాతృత్వాదులయందు విద్వాంసులుగూడ] పశుపక్ష్యాదులతో సమానులగుట వలనగూడ [నవి య. విద్యా వద్విషయము లగుచున్నవి] శ్రోత్రాదీంద్రియములకు శబ్దాది విషయ సంబంధముచే గలుగు జ్ఞానము ప్రతికూలమైనచో పశుపక్ష్యాదులచటనుండి దూరముగపోవుచున్నవి. అనుకూలమైనచో నావైపునకు బోవుచున్నవి. ఇది యెట్లన చేతిలోని కఱ్ఱనెత్తి యెదురుగా వచ్చుచున్నవానిం జూచి యీతడు తమను గొట్టవచ్చుచున్నాడని నిశ్చయించుకొని యవి పరుగెత్తును. పచ్చని గడ్డిపోచ బట్టుకొని వచ్చువానింజూచి యతని కభిముఖముగ నేగును. అటులనే శాస్త్రసంస్కృతులగు బురుషులుగూడ ఖడ్గము చేతబూని క్రూరదృష్టితో బొబ్బలించుచు వచ్చువారలం జూచి తొలగుచున్నారు. తదితరులంజూచి వారికడ కేగుచున్నారు. అందు

ప్రమేయాది వ్యవహారము పశుపక్ష్యాదులకు సమానము.

క్రోశతః ఖడ్గోద్యతకరాన్ బలవత ఉపలభ్య తతో నివర్తంతే, తద్విపరీతాన్ప్రత్యభిముఖీభవంతి. అతస్సమానః పశ్వాదిభిః పురుషాణాం ప్రమాణప్రమేయవ్యవహారః. పశ్వాదీనాం చ ప్రసిద్ధ ఏవావివేకపూర్వకః ప్రత్యక్షాదివ్యవహారః. తత్సామాన్యదర్శనాద్వ్యుత్పత్తిమతామపి పురుషాణాం ప్రత్యక్షాది వ్యవహారస్తత్కాల స్సమాన ఇతి నిశ్చీయతే ।

శాస్త్రీయేతు వ్యవహారే యద్యపి బుద్ధిపూర్వకారీ నావిది

వలన పశువులకును పురుషులకును ప్రమాణ ప్రమేయ వ్యవహారములు సమానములగుచున్నవి. ప్రమాణ ప్రమేయ వ్యవహారము లుత్పన్నమతులకు పశువులకుంగూడ సమానములగుటంజేసి యధ్యాసము ప్రత్యక్షాదిప్రమాణకాలమున సమానమే యని నిశ్చయింప బడుచున్నది. [అజ్ఞులు ప్రాజ్ఞులు, తిర్యగ్జంతువులు పతత్రములు వీనికన్నిటికిగూడ నిష్టమును గోరుట యనిష్టమును ద్రోసిపుచ్చుట సమానము. అధ్యాసమే యిట్టి ప్రవృత్తికంతకు కారణము.]

అ॥ పశు, పండిత, శకుంతాదికమునకు లోకవ్యవహారమునందు భేదములేదుగాన, ప్రమాతృత్వాదు లధ్యాసపురస్సరములని చెప్పనోపుగాక. శాస్త్ర మవిద్యావిషయమని యెట్లు చెప్పశక్యమను శంకకు సమాధానము చెప్పబడుచున్నది.

[లోకవ్యవహారమంతకును అజ్ఞాననిమిత్తమగు నహమభిమానము కారణమగుటంజేసి యది యవిద్వద్విషయమగుగాక!]

త్వాత్మనః పరలోకసంబంధమధిక్రియతే, తథాపి న వేదాంత వేద్యమశనాయాద్యతీతమపేతబ్రహ్మక్షత్రాది భేదమసంసార్యాత్మ తత్త్వమధికారేఽపేక్ష్యతే, అనుపయోగాదధికార విరోధాచ్చ. పాక్చ తథాభూతాత్మవిజ్ఞానాత్ ప్రవర్తమానం శాస్త్రమవిద్యావ

శాస్త్రముచే నుపదేశింపబడు శ్రౌతస్మార్తకర్మాచరణమునందన్ననో బుద్ధిపూర్వకముగ వానియందు బ్రవేశించువాడు తనకును పరలోకమునకును గలసంబంధమును దెలిసికొనక యట్టి కర్మాచరణమునకు దగడు.

శాస్త్రమవిద్యా విషయము

[దేహము వేరు, ఆత్మ వేరు అను జ్ఞానమున్నపుడే సోమాదిక్రతువు లాచరింపశక్యము. ఈక్రతు ఫలములు లోకాంతరమున ననుభవింగునవి. అచటి కీశరీరముపోనేరదు. ఇచటనే వదలివేయబడుచున్నది. కనుక దేహము ఆత్మయొకటి యనుజ్ఞానము గలవానికి సోమాది కర్మలయందు ప్రవృత్తి గలుగనేరదు. సోమాదులను విధించు శాస్త్ర మవిద్యావిషయము గానేరదు.] అయినను వేదాంత వేద్యము, ఆకలిదప్పుల కతీతము బ్రహ్మక్షత్రాదిభేదరహితము సంసారవిదూరమునగు నాత్మతత్త్వము కర్మాధికారి నపేక్షించుటలేదు. కర్మాధికార మాత్మతత్త్వమున కుపయోగింపదు. మీదుమిక్కిలి విరుద్ధముగూడ నగుచున్నది. ఆత్మ కర్తృత్వభోక్తృత్వవిశిష్టమని తలంచి స్వర్గకాముడు యజనాదులయందు బ్రవేశించుచున్నాడు,- నేనుకర్తను, యజనము చేయుచున్నాను, నేను భోక్తను, స్వర్గఫలము ననుభవించుదును, అను జ్ఞానములేక యజనమునందు బ్రవృత్తిగలుగదు.

ద్విషయత్వం నాతివర్తతే. తథాహి— 'బ్రాహ్మణో యజేత' ఇత్యాదీని శాస్త్రాణి ఆత్మని వర్ణాశ్రమవయోఽవస్థావిశేషాధ్యాసమాశ్రిత్య ప్రవర్తంతే।

కర్తృత్వభోక్తృత్వములు అవిద్యాకృతములు. బ్రాహ్మక్షత్రాది భేదముచే నీయజనాదులయందు భేదమును శాస్త్రము విధించుచున్నది. బ్రాహ్మక్షత్రాదిభేదముగూడ నవిద్యాకల్పితము. కర్తృత్వభోక్తృత్వాద్యభిమానవిదూరుడు బ్రాహ్మక్షత్రాది భేదరహితుడు నగువా డౌపనిషదమగు నాత్మజ్ఞానమున కర్హుడు. కనుక కర్మాధికారము జ్ఞానాధికారమునకు విరుద్ధము.] ఆత్మజ్ఞానము గలుగకపూర్వము కర్మాధికారము గలదు. అట్టికర్మాధికారము నుద్దేశించిన శాస్త్రము విద్యావంతునిగూర్చియే ప్రవర్తించుచున్నది. కాని యతనిని దాటిపోవుటలేదు. ఏలయన బ్రాహ్మణుడు యజనముచేయ వలయును మొదలగు శాస్త్ర మాత్మయందు బ్రాహ్మణాదివర్ణము గృహస్థాద్యాశ్రమము కృష్ణకేశిత్వాది వయస్సు ప్రతీకారయోగ్య మగుశరీరావస్థ మొదలగు విశేషాధ్యాసము నాశ్రయించి ప్రవర్తించుచున్నది, [ఇట్టి వర్ణాశ్రమ వయోవస్థలన్నియు శరీరధర్మములుగాని ఆత్మధర్మములుగావు. కాని యివియన్నియు నాత్మధర్మములని తలంచియే మనుజుడు యజనాదికర్మాసక్తుడగుచున్నాడు. అనగా శరీరధర్మముల నాత్మయందధ్యాసముచేసియే వానియందు ప్రవర్తించుచున్నాడు. కనుక కర్మశాస్త్రమంతయు నవిద్యావద్విషయమగుచున్నది.]

అధ్యాసో నామాతస్మింస్తద్బుద్ధిరిత్యవోచామ. తద్యథా.— పుత్రభార్యాదిషు వికలేషు సకలేషు వా అహమేవ వికలస్సకలో వేతి బాహ్యధర్మానాత్మన్యధ్యస్యతి; తథా దేహధర్మాన్ 'స్థూలోఽహం, కృశోఽహం గౌరోఽహం తిష్ఠామి గచ్ఛామి లంఘయామి' చేతి; తథేంద్రియధర్మాన్ 'మూకః క్లీబో బధిరః కాణోఽన్ధోఽహ'

అ. ఇట్లాక్షేప సమాధాన సద్భావములచే సమర్థింపబడిన యధ్యాసము సర్వానర్థహేతువని సోదాహరణముగ బ్రదర్శింపదలచి నిరూపితపూర్వమగు నధ్యాసలక్షణమును భంగ్యంతరముచే మఱియొకమారు జ్ఞాపకముచేయుచున్నారు.

వివ. అది కానిదానియందు దద్దానిబుద్ధి యధ్యాసమని చెప్పుదుము. శుక్తి రజతము కానేరదు. అయినను శుక్తిని రజతముగా భావించుబుద్ధి యధ్యాసము. లేనిది యున్నదని భావించుట కేవలము బుద్ధికల్పితము. అట్టిబుద్ధి భ్రాంతిమాత్రము. విషయమును గ్రహించు బుద్ధియొక్క లోపముచే యథార్థస్థితిని గ్రహింపలేక యన్యథాగ్రహించుటయే యధ్యాసలక్షణము. మఱియొకదానియందు స్మృతిరూపము పూర్వదృష్టమునగు దానియొక్క యవభాసన మధ్యాసమని పూర్వముదాహరింపబడినది. ఈలక్షణములు రెండును విరుద్ధములుగావు. 'అతస్మిన్' అనగా అదికానిదానియందు అనుటచే 'పరత్ర' శబ్దబోధితమగు నధిష్ఠానము సూచింపబడుచున్నది. 'తద్బుద్ధిః' అనగా కాని దానియొక్క బుద్ధియను సమాసమునందలి

అధ్యాసలక్షణముల రెండింటికిని సమన్వయము.

మితి:· తథాంతఃకరణధర్మాన్కామసంకల్పవిచికిత్సాధ్యవసాయాదీన్. ఏవమహం ప్రత్యయినమశేషస్వప్రచారసాక్షిణి ప్రత్యగాత్మన్యధ్యస్య తంచ ప్రత్యగాత్మానం సర్వసాక్షిణం తద్విపర్యయేణాంతఃకరణాదిష్వధ్యస్యతి ।

తచ్ఛబ్దముచే కానిదియగు రజతము, బుద్ధిశబ్దముచే యవభాసనము ద్యోతితములగుచున్నవి. "అతస్మిన్" అను పదముచే నవభాసించువస్తు వచట లేదనియు స్మృతిరూపత్వము గలదనియు తెలియజేయబడుచున్నది. 'తద్బుద్ధి' శబ్దము పూర్వదృష్టమను పదమును జ్ఞాపకముచేయుచున్నది. ఇట్లు పూర్వలక్షణమునందలి పరత్ర, స్మృతిరూపః పూర్వదృష్ట అవభాస యనుభాగములు అతస్మిన్ తద్బుద్ధిః యనుశబ్దములచే నవగతములగుచున్నవి.] అదికానిదానియందాబుద్ధి యెట్లు సంభవించుచున్నదియన, భార్యాపుత్రాదులు వికలులు సకలులగుచుండగ నేను వికలుడను నేను సకలుడనని బాహ్య ధర్మముల మనుజుడు తనయం దధ్యస్తము చేసికొనుచున్నాడు. [నేను అనుపద మాత్మసూచకము భార్యాపుత్రాదు లనాత్మరూపములగు భాహ్య విషయములు. వారల వికలత్వసకలత్వముల తనయందధ్యాసము చేసికొని నేనువికలుడను నేనుసకలుడనని చెప్పుకొనుచున్నాడు.] అట్లేతీరున నేను లావుగానున్నాను, కృశించియున్నాను, గౌరవర్ణముగనున్నాను, నిలబడియున్నాను, వెళ్ళుచున్నాను, ఎగురుచున్నాను, అనుమొదలగు దేహధర్మములను, మూగి గ్రుడ్డి చెవుడు, నపుంసత్వము మొదలగు నింద్రియధర్మములను, కామము, సంకల్పము సందే

ఏవమయమనాదిరనన్తో నైసర్గికోఽధ్యాసో మిథ్యాప్రత్యయరూపః కర్తృత్వభోక్తృత్వప్రవర్తకస్సర్వలోకప్రత్యక్షః ।

హము, శ్రద్ధ మొదలగు నన్తఃకరణధర్మములను తనయం దారోపించుకొనుచున్నాడు. ఈవిధముగనే అహంఅని తనను తెలిసికొను ప్రమాతయు స్వప్రచారము [లనగా నహంకార ప్రచారములగు] కామసంకల్పకర్తృత్వాదులకు సాక్షియు నగు ప్రత్యగాత్మను నన్తఃకరణము ఇంద్రియములు దేహము దారపుత్రాదులు లోనుగాగలవానియం దారోపించుచున్నాడు.

అ॥ అధ్యాసభాష్యముపసంహరింపబడుచున్నది.

[అవిద్యాపరికల్పితమగుటచే] అధ్యాస మీవిధముననాదియు, [యథార్థజ్ఞానము గలుగువరకది యుండుటవలన] అనంతము [పూర్వసంస్కారముచే నధ్యాసము,
ఉపసంహారము అధ్యాసముచే సంస్కారము ఇట్లుప్రవాహరూపమున] నైసర్గికము, [శుక్తిరజతమువలె ప్రత్యక్షముగ కాన్పించుటచే లేదనుటకును, యథార్థమున లేకుండుటచే సత్యమనుటకు శక్యముకాకుండుటచే] ననిర్వాచ్యరూపము గలదియు, కర్తృత్వభోక్తృత్వాదులకు కారణభూతమైనదగుటయు సర్వజనానుభవసిద్ధము నగుచున్నది. [ఇట్లు నైసర్గికోఽయం లోకవ్యవహారః యని సమాధానభాష్యమునందు చేయబడిన యధ్యాసప్రతిజ్ఞ సర్వలోకప్రత్యక్షః అని నిగమనము చేయబడుచున్నది.]

విషయప్రయోజనే అస్యానర్థహేతోః ప్రహాణాయాత్మైకత్వవిద్యాప్రతిపత్తయే సర్వే వేదాంతా ఆరభ్యంతే।

అ॥ సర్వానర్థకారణమగు నధ్యాసమునకు ప్రతీకారప్రదర్శనపూర్వకముగ గ్రంథముయొక్క విషయప్రయోజనములు చూపుచున్నారు.

[కర్తృత్వ భోక్తృత్వాది] అనర్థహేతువగు నధ్యాసమును బాఱద్రోలుట కద్వితీయమగు నాత్మజ్ఞానము సాధనము. అట్టిజ్ఞానోపలబ్ధికొఱకు సమస్తవేదాంతములు ప్రారంభములగుచున్నవి. [బ్రహ్మాత్మైక్యమే సమస్తవేదాంతములయొక్క నిశ్చితమగు నఖండార్థము. సమస్తవేదములయొక్క నిశ్చితార్థములు వేదాంతములు. బ్రహ్మసాక్షాత్కార మీశాస్త్రముయొక్క విషయమనియు, సర్వానర్థహేతుభూతమగు నధ్యాసానివృత్తియే రూపముగాగల మోక్షము ప్రయోజనమనియు, ప్రమాతృత్వాద్యధ్యాసచే భ్రాంతిచిత్తుడగువా డీశాస్త్రమున కధికారియనియు వేదాంతదర్శనముయొక్క విషయప్రయోజనాధికారు లిచట నిరూపింపబడుచున్నాను.

విషయప్రయోజనాధికారములు

ప్రతిజ్ఞ

సర్వలోకప్రత్యక్షము. సర్వానర్థబీజమునగు నధ్యాస దొలగింపదగినది యగుటచే నీశాస్త్ర మారంభణీయమగుచున్నదియని గ్రంథారంభమునకు చేయబడిన పూర్వపక్షమునకు సమాధానము పూర్తిచేయబడినది.] .

ప్రతిజ్ఞా- యథా చాయమర్థస్సర్వేషాం వేదాంతానాం, తథా వయమస్యాం శారీరకమీమాంసాయాం ప్రదర్శయిష్యామః ।

అ॥ వేదాన్తముల కన్నిటికి నభిప్రేతమగు నీయర్థమును ప్రదర్శించుటకు శారీరకమీమాంసాభాష్య మారంభింపబడుచున్న దనుచున్నారు.

ఆత్మైకత్వప్రదర్శనమె సర్వవేదాన్తములకు ప్రయోజన మెట్లగుచున్నదో ఆతీరుననే యావిషయము నీ శారీరకమీమాంసాభాష్యమునందు బ్రదర్శించుచున్నాము.

శారీరక మీమాంస

[శ్రీకృష్ణద్వైపాయనులు విరచించిన 555 బ్రహ్మసూత్రములకు శ్రీశంకరభగవత్పాదులు శారీరకమీమాంస యను భాష్యమును విరచించిరి. శరీరమే శరీరకము. క ప్రత్యయమునకు స్వార్థ మర్థము. శారీరకమునందుండువాడు శారీరకుడు అనగా జీవుడు. పరమపురుషార్థహేతుభూతమగు సూత్రార్థమును నిర్ణయించు విషయవిచారణము మీమాంసయనబడును. పదచ్ఛేదము పదార్థోక్తి, విగ్రహము, వాక్యయోజనము, ఆక్షేపమునకు సమాధానమును నైదును వ్యాఖ్యానలక్షణములు. సంగ్రహవాక్యములతో గూడిన వ్యాఖ్యానము భాష్యము. సహేతుకముగ వివరింపవలసిన యర్థమును మున్ముందు సంగ్రహముగ నొకవాక్యమున చెప్పి తరువాత వివక్షితార్థమును విస్తరించుట శాంకరభాష్యశైలియందు విలక్షణమగు విశేషము. ఇట్టి సంగ్రహవాక్యములు తరుచు పంచమ్యంతములుగానుండును.]

— అధ్యాసభాష్య సంక్షిప్తార్థము —

విషయి విషయ శబ్దబోధితములగు ఆత్మానాత్మలు వాని ధర్మములుగూడ నన్యోన్యము తాదాత్మ్యభావము నొందుటకు శక్యము కానంత విరుద్ధస్వభావములు గలవగుటంజేసి వాని యన్యోన్యాధ్యాస మిసుమంతయు సంభవము కాదుకనుక జీవబ్రహ్మైక్యమునుగూర్చి విచారించు నీశాస్త్ర మారంభణీయము కాదని పూర్వపక్షి యాక్షేపణము. విషయి విషయముల రెండింటికిని వానివాని ధర్మములకు నన్యోన్యమధ్యాసము చేయుటయు, సత్యానృతములను జోడించి ప్రత్యేకించుటకు చేతగాక, నేను, ఇది, ఇది నేను, ఇది నాది యను లోకవ్యవహారము స్వభావసిద్ధము. ఇట్టి యధ్యాస మనుభవసిద్ధమగుచుండ నది యెట్లు సంభవించునని వితర్కించుట నిరర్థకము.

పూర్వము చూచిన యొకవస్తువుయొక్క స్మృతిరూప సదృశమగు రూపము మరియొకదాని యందవభాసించుట యధ్యాస మనబడును. ఇట్టి యధ్యాసకు రెండువస్తువు లుండ నవసరమైనను ఆరెంటును ప్రత్యక్షములుగా నుండనవసరము లేదు. అప్రత్యక్షమగు విషయికిని ప్రత్యక్షమగు విషయమునకును నధ్యాస సంభవమగుచున్నది. సాక్షిత్వస్వరూపమును జెప్పవలసినచ్చినపుడు విషయియని చెప్పినను, అస్మత్ప్రత్యయగోచరత్వమునకు విషయికూడ విషయమగుచున్నాడు. అనాదియగు నజ్ఞానమే విషయివిషయముల యన్యోన్యాధ్యాస కారణము. కాని విషయి యిట్టి విషయతద్ధర్మముల యధ్యాసచే సంస్పృష్టము కాదు. ఇట్టియధ్యాసను బురస్కరించుకొని

కర్మశాస్త్ర మోక్షశాస్త్ర సంబధములు ప్రమాణప్రమేయ రూపములగు సర్వవ్యవహారములు జరుగుచున్నవి. జీవుడు ప్రమాత. అతని ప్రమాతృత్వము జ్ఞానేంద్రియాది ప్రమాణాధీనము. అహంభావములేక ప్రమాతృత్వము లేదు. అహమభిమాన మవిద్యాప్రాప్తము. లోకవ్యవహార విషయమునందు మనుష్యులకును పశువులకు భేదములేదు. సోమాదిక్రతు ఫల విషయములగు స్వర్గలోకాదులు గూడ నజ్ఞాననిమిత్తములే యగుచున్నవి. ఆత్మ కర్తృత్వభోక్తృత్వవిశిష్టుడని తలచినపుడే సోమాదులయందు ప్రవృత్తికలుగును. వర్ణాశ్రమాదిధర్మములాత్మవియని తలంచుటయే నట్టి ప్రవృత్తికి కారణము. కనుక శాస్త్రములన్నియు నవిద్యావద్విషయములే యగుచున్నవి.

అదికాని దానియం దద్దానిబుద్ధి యధ్యాస మనబడును. బాహ్యములగు భార్యాపుత్రాదుల ధర్మములు, దేహధర్మములు, ఇంద్రియధర్మములు, అన్తఃకరణధర్మములు, మొదలగునవి యన్నియు నాత్మయం దధ్యస్తము చేయబడుచున్నవి. ఇట్టియధ్యాసము అనాది, అనంతము, నైసర్గికము, అనిర్వాచ్యము, కర్తృత్వాదులకు కారణభూతము, సర్వజనానుభవసిద్ధము నగుచున్నవి. ఇట్టి యధ్యాసము సర్వానర్థహేతువు. దీనిని బాఅద్రోలుట కద్వితీయాత్మజ్ఞానము సాధనము. ఇట్టియాత్మజ్ఞానము నుపదేశించుటకే వేదాంతము లన్నియు ప్రవర్తించుచున్నవి. బ్రహ్మజ్ఞానము వాని విషయము. మోక్షము వాని ప్రయోజనము. భ్రాంతచిత్తుడు అధికారి. కనుక నీశాస్త్ర మారంభణీయము.

అధ్యాసభాష్యము - సమాప్తము.

(1) జిజ్ఞాసాధికరణమ్ సూ. 1

వేదాంతమీమాంసాశాస్త్రస్య వ్యాచిఖ్యాసితస్యేదమాదిమం సూత్రమ్.—

జిజ్ఞాసాధికరణము

ఈ యధికరణమునకు —

విషయవాక్యము — "తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ" (తై. 3-1)

విశయము — బ్రహ్మము ప్రసిద్ధమా! అప్రసిద్ధమా!

పూర్వపక్షము — ప్రసిద్ధమైన తెలుసుకొన నవసరము లేదు. అప్రసిద్ధమైన తెలియనక్కర లేదు. కనుక బ్రహ్మవిచార మనవసరము.

ఉత్తరము — బ్రహ్మమున్నదియని చెప్పబడుచున్నది. కనుక తెలిసికొనదగినది.

అవలోకనీయములగు ప్రమాణవాక్యములు :—

(తై. 2-1; 3-1; ఛాందో. 8-1-6.)

అ॥ తాము భాష్యమును రచియింపగోరిన వేదాంతమీమాంసాశాస్త్రమునకుఁ జెప్పబోవు నది యాదిమసూత్రము. [బ్రహ్మము సందిగ్ధవిషయముగనుక జిజ్ఞాస్య మనగా తెలిసికొనదగినది యగుచున్నది. బ్రహ్మజిజ్ఞాస గలిగినపుడు వేదాంతములు మీమాంస్యములు అనగా విచారణీయములగుచున్నవి. జీవబ్రహ్మైక్యము నుపదేశించు వేదాంతశాస్త్రము యొక్క నిశ్చితార్థమును వివరించుటకై విరచింపబడిన 555 సూత్రములలో ప్రథమమీ సూత్రము చెప్పబడుచున్నది. ఆ సూత్రముతో శాస్త్రమారంభమగుటంజేసి అదిగూడ శాస్త్రాంతర్భాగమై దానితో శాస్త్ర మారంభమగుచున్నది.

అథాతో బ్రహ్మజిజ్ఞాసా (1)

తత్రాథశబ్ద ఆనంతర్యార్థః పరిగృహ్యతే; నాధికారార్థః, బ్రహ్మజిజ్ఞాసాయా అనధికార్యత్వాత్; మంగళస్య చ వాక్యార్థే సమన్వయాభావాత్; అర్థాంతరప్రయుక్త ఏవ హ్యథశబ్దః శ్రుత్యా

టీ॥ అథ=సాధనచతుష్టయ సంపత్త్యనంతరము; అతః= కారణముండుటవలన; బ్రహ్మ జిజ్ఞాసా = బ్రహ్మను దెలిసికొనుటకు కోరిక [కలుగును].

ఈసూత్రమున నథశబ్దమున (1) కానంతర్యార్థము పరిగ్రహింపబడుచున్నది. ఏలనన, బ్రహ్మజిజ్ఞాస ప్రారంభ యోగ్యము గాదు. బ్రహ్మమును దెలిసికొనవలయునను కోర్కె బ్రహ్మజిజ్ఞాస. ఇచ్ఛ ప్రారంభవిషయము కాదు. [పురుషుడు జేయదగిన యొకవ్యాపార మారంభశేయము].

అథశబ్దార్థము (2) వాక్యార్థమునందు సమన్వయము కుదురదు గనుక మంగళార్థముగూడ గ్రహింపవీలులేదు. [గ్రంథారంభమునందు మంగళాచరణ మాచరింపవలయును గదా యనన] మరియొకయర్థమున వాడబడినను అథయను పదము విన్నంతమాత్రమున మంగళప్రయోజనక మగుచున్నది. [వేణువీణానాదశ్రవణము పూర్ణకుంభదర్శనము మొదలగునవి కార్యాంతర ప్రయుక్తములయినను శుభ ప్రదము లగుచున్నవి. "ఓంకారశ్చాథశబ్దశ్చ ద్వావేతౌ బ్రహ్మణః పురా। కంఠంభిత్త్వా వినిర్యాతౌ తస్మాన్మాంగళికావుభౌ" యను నభియుక్తోక్తిచే నన్యథాప్రయుక్తమయినను అథశబ్దశ్రవణముచే మంగళాచరణము సిద్ధించును. [ప్రకృతమున జెప్పదలచిన విషయమున కవసరముగ మున్ముందు

మంగళప్రియోజనో భవతి; పూర్వప్రకృతాపేక్షయాశ్చ ఫలత
అసంతర్యావ్యతిరేకాత్।

సతిచానంతర్యార్థత్వే, యథా ధర్మజిజ్ఞాసాపూర్వవృత్తం వేదా

మరియొక విషయమును చెప్పవలసినపు డావిషయమును జెప్పినతరువాత చెప్పదలచినవిషయము చెప్పుదుము. ఇట్టియర్థ మథశబ్దముచే చెప్పబడుట లేదాయన] (3) పూర్వము చెప్పవలసినదానికి తనువాత చెప్పనగు ఫలమగుటచే నానంతర్యార్థము విరుద్ధముగాదు. హేతురూపమున ముందొకటి చెప్పి దాని ఫలముగ మరియొకటి చెప్పినచో నచట యానంతర్యార్థము స్వయముగా సిద్ధించుచుండుటచే నథశబ్దము ప్రత్యేకము చెప్ప నవసరము లేకుండును. [అనగా ప్రకృతము వివక్షితమగు బ్రహ్మజిజ్ఞాసకు పూర్వాంగముగ మఱియొకటి చెప్పవలసి వచ్చి నద్దాని చెప్పినతరువాత. బ్రహ్మజిజ్ఞాసను చెప్పినచో ముందు చెప్పవలసినదానికి ప్రకృతము చెప్పదలచిన విషయము ఫలభూతమగుటచే నప్రయత్నముగ నానంతర్యార్థము సిద్ధమగుచున్నది. అప్పుడు ప్రత్యేకముగ నథశబ్దము నుపయోగింప నవసరములేదు. కనుక నశథబ్దమున కిచట నానంతర్యార్థమును చెప్పవలెను].

అథశబ్దమున కానంతర్యార్థము సిద్ధించుచుండగా ధర్మజిజ్ఞాసకు పూర్వము నియతముగ వేదాధ్యయన మపేక్షితమయినట్లు బ్రహ్మజిజ్ఞాసకు పూర్వము నియతముగ నేది

ధ్యయనం నియమేనాపేక్షతే, ఏవం బ్రహ్మజిజ్ఞాసాపి యత్పూర్వవృత్తం నియమేనాపేక్షతే తద్వక్తవ్యం. స్వాధ్యాయానంతర్యం తు సమానం ।

పూ. పక్షీ - నన్విహకర్మావబోధానంతర్యం విశేషః; ।

సిద్ధాంతీ - ధర్మజిజ్ఞాసాయాః ప్రాగప్యధీతవేదాంతస్య బ్రహ్మజిజ్ఞాసోపపత్తేః. యథా చ హృదయాద్యవదానానామానంతర్యనియమః, క్రమస్య వివక్షితత్వాత్, న తథేహ క్రమో వివక్షితః; శేషశేషిత్వేఽధికృతాధికారే వా ప్రమాణాభావాత్. ధర్మబ్రహ్మజిజ్ఞాసయోః. ఫలజిజ్ఞాస్య భేదాచ్చ. అభ్యుదయఫలం ధర్మజ్ఞానం, తచ్చా

ధర్మ బ్రహ్మజిజ్ఞాసలకు నియతి పూర్వ వృత్తిము లేదు

యపేక్షితమగుచున్నదో అద్దాని జెప్పవలసియున్నది. (4) స్వాధ్యాయము బ్రహ్మజిజ్ఞాసకు ప్రత్యేక మపేక్షితము కాదు]

స్వాధ్యాయము ధర్మబ్రహ్మజిజ్ఞాసల రెండింటికిని నియతముగ పూర్వవృత్తమగుట సమానమే [గురుముఖోచ్చారణము ననుకరించి స్వోచ్చారణముచే బుఱ్ఱలముగ గ్రహింపబడు వేదాధ్యయనము స్వాధ్యాయ మనబడును. కాని బ్రహ్మజిజ్ఞాసకుపూర్వము నియతముగ స్వాధ్యాయము చేయనక్కఱలేదు.]

పూ. పక్షీ .- ముందు కర్మను గూర్చి దెలిసికొనుట విశేషముగదా !

సిద్ధాంతి :- అట్టి అవసరము లేదు

వేదాంతముల నధ్యయనము జేసినవానికి ధర్మజిజ్ఞాసకు పూర్వమే బ్రహ్మజిజ్ఞాస గల్గుట కవకాశము గలదు.

నుష్ఠానాపేక్షం; నిశ్శ్రేయసఫలం తు బ్రహ్మవిజ్ఞానం, న చానుష్ఠానాంతరాపేక్షం; భవ్యశ్చ ధర్మో జిజ్ఞాస్యో న జ్ఞానకాలేఽస్తి, పురుషవ్యాపారతంత్రత్వాత్; ఇహ తు భూతం బ్రహ్మ జిజ్ఞాస్యం నిత్యవృత్తత్వాత్ న పురుషవ్యాపారతంత్రం. చోదనాప్రవృత్తిభేదాచ్చ.

యాగపశువుయొక్క హృదయాద్యవయవముల గ్రహించుట యందు క్రమము చెప్పబడినట్లిచట ధర్మజిజ్ఞాసతరువాత బ్రహ్మజిజ్ఞాస యని జిజ్ఞాసాక్రమము చెప్పనుద్దేశ్యములేదు. [ధర్మబ్రహ్మజిజ్ఞాసలు రెండు నొక్కరికే యుండనవసరము లేదు.] మఱియు తగుప్రమాణము కానరాకుండుటచే ధర్మబ్రహ్మజిజ్ఞాసల రెండింటికిని అంగాంగిభావము గాని యోగ్యతాయోగ్యభావముగాని చెప్పశక్యముగాదు. [బ్రహ్మజిజ్ఞాస ముఖ్యము. ధర్మజిజ్ఞాస యంగము గనుక రాజ్యమున్నపుడే రాజత్వము పూర్తిఅయినటుల ధర్మజిజ్ఞాస యున్నపుడే బ్రహ్మజిజ్ఞాస పూర్తియగుననుటకుగాని, పట్టభద్రుడయిన వానికి మాత్రమే యుద్యోగాధికారము గలదన్నట్లు ధర్మజిజ్ఞాసగలవాడే బ్రహ్మజిజ్ఞాసకర్హుడనిగాని చెప్పవీలులేదు.] (5) ధర్మజిజ్ఞాసకును బ్రహ్మజిజ్ఞాసకును ఫలములు వేరు. జిజ్ఞాస్యమగు విషయము వేరు. ధర్మజ్ఞానమువలన నభ్యుదయము లభించును. అది కర్మానుష్ఠానమును గోరును. బ్రహ్మజ్ఞానమువలన నిఃశ్రేయసము లభించును. అదికర్మానుష్ఠానము కంటెభిన్నమగు మఱియొకదానిని గోరును. (6). ధర్మము క్రియాసాధ్యము. ధర్మజిజ్ఞాసాకాలమునందాఫలములేదు. ధర్మము పురుషవ్యాపారము నాధారము చేసికొనియున్నది. [స్వర్గము

యా హి చోదనా ధర్మస్య లక్షణం, సా స్వవిషయే నియుఞ్జానైవ పురుషమవబోధయతి; బ్రహ్మచోదనా తు పురుషమవబోధయత్యేవ కేవలం; అవబోధస్య చోదనాజన్యత్వాన్న పురుషో ఽ వబోధే నియుజ్యతే—యథాఽక్షసన్నికర్షేణార్థావబోధే, తద్వత్. తస్మాత్

నందుకొరిక, తరువాత సోమయాగాచరణము, తరువాత కొత్తగా స్వర్గఫలముదయించుట జరుగును. ముందుచెప్పినది తరువాతదానికి కారణమై యొకదానితరువాత మరియొకటి బుట్టుచున్నది. విధ్యుక్తమగు యాగాద్యాచరణమే ధర్మమనుట పూర్వమీమాంసాశాస్త్రసమ్మతము] జిజ్ఞాస్యమగు బ్రహ్మమన్ననో సిద్ధమయిన వస్తువు. అది నిత్యమగుటవలన పురుషవ్యాపారముచే సాధింపతగినది గాదు. [బ్రహ్మజ్ఞానఫలము నిరవధికశ్రేయస్సగుటవలన నిఃశ్రేయస్సనబడుచున్నది,]

(7) ధర్మబ్రహ్మజిజ్ఞాసలు పురుషుని విభిన్నమార్గముల ప్రేరేపించుచున్నవి. ధర్మలక్షణమగు చోదన పురుషుని స్వవిషయమగు కర్మాచరణమునందు నియమించుచు దానిఫలమును బోధించును. బ్రహ్మచోదనమన్ననో క్రియాచరణముతో నెంతమాత్రము సంబంధములేని జ్ఞానమునుమాత్రము పురుషుని కుపదేశించును. బ్రహ్మజ్ఞానము క్రియాజన్యము కాకుండుటవలన దానికొరకు పురుషుడు క్రియాచరణమునందు నియమింపబడడు. నియమనము లేకయే విషయేన్ద్రియసంనికర్షచే విషయజ్ఞానము గలిగినట్లు బ్రహ్మజ్ఞానమువలన బ్రహ్మావబోధము కలుగును. [ధర్మమునకు చోదనాలక్షణమగు క్రియాచరణము విషయము. బ్రహ్మజిజ్ఞాసాచోదనకు జిజ్ఞాసువగు పురుషుడు విషయము. ఇట్లు

మపి వక్తవ్యం, యదనంతరం బ్రహ్మజిజ్ఞాసోపదిశ్యత ఇతి ।

ఉచ్యతే — నిత్యానిత్యవస్తువివేకః, ఇహాముత్రార్థఫలభోగ విరాగః, శమదమాదిసాధనసంపత్, ముముక్షుత్వం చ. తేషు హి సత్సు ప్రాగపి ధర్మజిజ్ఞాసాయా ఊర్ధ్వం చ, శక్యతే బ్రహ్మజిజ్ఞా

ధర్మబ్రహ్మజిజ్ఞాసల కంగాంగిసంబంధముగాని యేకకర్తృక మగు నానుపూర్వ్యముగాని చోదనాసామ్యముగాని ఫలజిజ్ఞాస్యల యైక్యముగాని లేకుండుటవలన ధర్మజిజ్ఞాస నియతముగ బ్రహ్మజిజ్ఞాసకు పూర్వవృత్తము కానేరదు.]

అట్లయినచో దేనివారుత బ్రహ్మజిజ్ఞాస యుపదేశ్య మగుచున్నదో చెప్పవలసియున్నది. అది చెప్పబడుచున్నది. నిత్యానిత్యవస్తువివేకము, ఇహాముత్రఫలభోగవిరాగము, శమదమాదిసంపత్తి ముముక్షుత్వము ఈ నాలుగు గలిగి యుండగా ధర్మజిజ్ఞాస కలుగకపూర్వము తరువాతనుగూడ బ్రహ్మను దెలిసికొను నిచ్ఛయు, దెలిసికొనుటయు శక్యము. ఇవి లేనిచో బ్రహ్మజిజ్ఞాసగాని బ్రహ్మజ్ఞానముగాని శక్యము గాదు. [బ్రహ్మము నిత్యము; తదితర మనిత్యము. ఈ రెండింటిని ప్రత్యేకించుట నిత్యానిత్యవస్తువివేకము. పశుధనాది ఇహ లోకభోగములయందు స్వర్గలోకబ్రహ్మలోకాది పరలోకభోగ ములయందును గూడ సంపూర్ణవైరాగ్యము ఇహాముత్రఫల భోగవిరాగము; అంతరింద్రియనిగ్రహము శమము; బహిరింద్రి యనిగ్రహము దమము ఉపరతి, తితీక్ష, శ్రద్ధ మొదలగునవి ఆదిశబ్దార్థము. జనన మరణరూపమగు సంసారమునుండి విము

సితుం జ్ఞాతుం చ; నవిపర్యయే. తస్మాదథశబ్దేన యథోక్త సాధన సంపత్త్యానంతర్యముపదిశ్యతే ।

అతశ్శబ్దో హేత్వర్థః. యస్మాద్వేద ఏవాగ్నిహోత్రాదీనాం శ్రేయస్సాధనానామనిత్యఫలతాం దర్శయతి—'తద్యథేహకర్మచితో లోకః క్షీయత ఏవమేవాముత్రపుణ్యచితో లోకః క్షీయతే' (ఛాందో. 8-1-6) ఇత్యాదిః, తథా, బ్రహ్మవిజ్ఞానాదపి పరం పురుషార్థం దర్శయతి — 'బ్రహ్మవిదాప్నోతి పర' మిత్యాది (తై. 2-1)

క్తిని జెంద దీవ్రిమగు నిచ్ఛ ముముక్షుత్వము.] కనుక నథ. శబ్దముచే యథోక్తసాధనసంపత్త్యనంతరమని యర్థ ముపదిష్ట మగుచున్నది.

అతః శబ్దమునకు హేతు వర్థము. శ్రేయఃసాధనములగు నగ్నిహోత్రాది శ్రౌతస్మార్తకర్మఫలము లనిత్యములని వేదమే చూపుచున్నది. "ఏప్రకార మీలోకమునందు కృష్యాదికర్మసంపాదితమగు సస్యాదిభోగజాత మంతయు నశించుచున్నదో ఆప్రకారమే పుణ్యసంపాదితము ముందుగాబోవునది యగుస్వర్గాది పుణ్యలోకభోగముగూడ నశించునదియే యగుచున్నది, యని (చా. 8-1-6) శ్రుతి చెప్పుచున్నది. బ్రహ్మవిజ్ఞానమువలననే పరమపురుషార్థము లభించునని "బ్రహ్మవిదుఁడు బ్రహ్మమును బొందునను" (తై. 2-11) శ్రుతి పలుకుచున్నది. కనుక యథోక్తసాధనసంపత్త్యనంతరము బ్రహ్మజిజ్ఞాస కర్తవ్యమగుచున్నది. [శ్రౌతస్మార్తాదికర్మఫలములగు స్వర్గాదులు

అతఃశబ్దము

ఽస్మాద్యథోక్త సాధన సంపత్త్యనంతరం బ్రహ్మజిజ్ఞాసా కర్తవ్యా।

బ్రహ్మణో జిజ్ఞాసా బ్రహ్మజిజ్ఞాసా. బ్రహ్మ చ వక్ష్యమాణ లక్షణం—'జన్మాద్యస్యయత' ఇతి. అత ఏవ న బ్రహ్మశబ్దస్య జాత్యాద్యర్థాంతరమాశంకితవ్యం. బ్రహ్మణ ఇతికర్మణిషష్ఠీ.

శ్రేయస్సులు. బ్రహ్మజ్ఞానఫలమగు బ్రహ్మవాప్తి నిఃశ్రేయస్సు. అనగా నంతకంటె శ్రేయస్తరమైనదిగాని దానితో సమానమైన శ్రేయస్సు] మరియొకటిగాని లేదని తాత్పర్యము.

బ్రహ్మజిజ్ఞాసా శబ్దార్థము.

బ్రహ్మముయొక్క జిజ్ఞాస బ్రహ్మజిజ్ఞాస, జన్మాదులనగా జగత్తుయొక్క సృష్టిస్థితిలయములు దేనివలన గలుగుచున్నవో అది బ్రహ్మమని బ్రహ్మలక్షణము ముందు చెప్పబోవుచున్నారు. అందువలన బ్రహ్మశబ్దమునకు బ్రాహ్మణజాతి మొదలగు నితరార్థములు శంకనీయములుగావు. [బ్రహ్మలోకము. బ్రాహ్మణజాతి జీవుడు, వేదము, కమలాసనుడు మొదలగు ననేకార్థములు బ్రహ్మశబ్దమునకుం గలవు. గాబోవు సూత్రముచే జగదుత్పత్తిహేతువగు బ్రహ్మము ప్రస్తుతమని తెలియుచున్నది. (1) కనుక బ్రహ్మశబ్దమున కితరార్థములు ప్రకృతములుగావు. (2) బ్రహ్మము యొక్క అనుచోట వినవచ్చుచున్న షష్ఠీవిభక్తికి కర్మార్థము చెప్పవలెను గాని సంబంధసామాన్యార్థము చెప్పరాదు. [షష్ఠీవిభక్తిచే రెండువస్తువులకు సామాన్యముగ నేదోయొక సంబంధము గలదని మాత్రము తెలియును. ఆసంబంధమెట్టిదో తెలియదు] తెలిసికొనుట కిచ్ఛ

వశేషే; జిజ్ఞాస్యాపేక్షత్వాజ్జిజ్ఞాసాయాః, జిజ్ఞాస్యాంతరానిర్దేశాచ్చ।

పూ. పక్షీ : నను శేషషష్ఠీపరిగ్రహేఽపి బ్రహ్మణో జిజ్ఞాసాకర్మత్వం నవిరుధ్యతే, సంబంధిసామాన్యస్య విశేషనిష్ఠత్వాత్ ।

సిద్ధాంతీ : ఏవమపి ప్రత్యక్షం బ్రహ్మణః కర్మత్వముత్సృజ్య సామాన్యద్వారేణ పరోక్షం కర్మత్వం కల్పయతో వ్యర్థః ప్రయాసస్స్యాత్ ।

యెపుడును తెలిసికొనఁ గోరినదానిని నపేక్షించును. [అనగా జిజ్ఞాస్యమగు వస్తువు లేక జిజ్ఞాస కలుగనేరదు. కోరుట యనునది సకర్మకక్రియ. బ్రహ్మమును దెలియకోరుట వలన బ్రహ్మము తెలియకోరు క్రియకు కర్మ యగుచున్నది] తెలిసికొనఁగోరతగినది బ్రహ్మముదక్క మఱియొకటియున్నట్లు నిర్దేశింపబడుట లేదు.

పూ. పక్షి : షష్ఠీవిభక్తిని సంబంధసామాన్యార్థమున గ్రహించినను బ్రహ్మమునకు జిజ్ఞాసాక్రియకు కర్మార్థము చెప్పుటలో విరోధమేమియు లేదుగదా! సంబంధమును సామాన్యముగ చెప్పినపుడు విశేషసంబంధముగూడ నవగతమగును.

సిద్ధాంతి : సంబంధసామాన్యముచే విశేషసంబంధమవగతమగుచున్నను, ప్రత్యక్షముగ గానిపించుచున్న కర్మత్వమును పరిత్యజించి సంబంధ సామాన్యముద్వారా దూరముగ కర్మత్వము కల్పించుట వ్యర్థమగు ప్రయాస యగును.

పూ. పక్షీ : న వ్యర్థః, బ్రహ్మశ్రితాశేషవిచారప్రతిజ్ఞానార్థత్వాదితిచేత్, న ।

సిద్ధాంతీ : న ప్రధానపరిగ్రహే తదపేక్షితానామప్యర్థాక్షిప్తత్వాత్. బ్రహ్మ హి జ్ఞానేనాప్తుమిష్టతమత్వాత్ ప్రధానం. తస్మిన్ ప్రధానే జిజ్ఞాసాకర్మణి పరిగృహీతే, యైర్జిజ్ఞాసితైర్వినా బ్రహ్మజిజ్ఞాసితం న భవతి, తాన్యర్థాక్షిప్తాన్యేవేతి న పృథక్ సూత్రయితవ్యాని ।

పూ. పక్షి: బ్రహ్మమును గురించిన సమస్త విచారము సంబంధసామాన్యమునందిమిడియుండుటవలన వ్యర్థము కాదు.

సిద్ధాంతి: మీ వాదము సరికాదు. (3) ప్రధానమగు బ్రహ్మమునే జిజ్ఞాసావిషయముగ గ్రహించిన, అద్దానికి సంబంధించిన సమస్త విషయములు పరిగ్రహింపబడినవియగును. [షష్ఠికి సంబంధ సామాన్యార్థమును గ్రహించిన అద్దానికి సంబంధించి లక్షణప్రమాణాదుల జిజ్ఞాస కలుగవచ్చునుగాని సాక్షాత్తు బ్రహ్మనుగూర్చిన జిజ్ఞాస కలుగవలయునను నియమము లేదు. సూత్రమునందు బ్రహ్మము జిజ్ఞాసకు ముఖ్యవిషయమనియు, అది తెలియబడుచుండగా, అద్దాని ఉపకరణ విచారణఫలము స్వయముగనే లభించుననియు సాక్షాత్తుగ చెప్పబడుచున్నది]. బ్రహ్మమే జ్ఞానము వలన పొందతగిన వస్తువులన్నిటిలోను యిష్టతమమగుటవలన ముఖ్యమగుచున్నది. ప్రధానమగు బ్రహ్మము జిజ్ఞాసాక్రియకు కర్మగా గ్రహించబడినదగుచుండగా, జిజ్ఞాసితములగునేవి లేక బ్రహ్మము జిజ్ఞాసితము కాదో అవి అన్నియును అర్థాత్సిద్ధములే అగుచున్నవి. కనుక వానిని సూత్రమునందు

వ్యాని యథా 'రాజాసౌ గచ్ఛతీ' త్యుక్తే సపరివారస్య రాజ్ఞో గమన ముక్తం భవతి, తద్వత్ ।

శ్రుత్యనుగమాచ్చ. 'యతో వా ఇమాని భూతాని జాయంతే' (తై.3-1) ఇత్యాద్యాః శ్రుతయః, 'తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మే' తీతి ప్రత్యక్షమేవ బ్రహ్మణో జిజ్ఞాసాకర్మత్వం దర్శయంతి. తచ్చ కర్మణి షష్ఠీపరిగ్రహే సూత్రేణానుగతం భవతి. తస్మాద్బ్రహ్మణ ఇతి కర్మణిషష్ఠీ ।

ప్రత్యేకముగ పలుకరింపపనిలేదు. 'రాజు వెళ్ళుచున్నాడు' అని పలికినప్పుడు, పరివారముతో వెళ్లుచున్నాడని చెప్పినట్లె యగును, ఆరీతిగనే యిచటగూడ గ్రహించతగును.

షష్టికి కర్మార్థత్వము శ్రుతిసమ్మతము

(4) శ్రుతి ననుసరించుటవలనగూడ షష్టికి కర్మార్థత్వము సిద్ధమగుచున్నది. 'దేనివలన యీభూతములన్నియు నుత్పన్నములగుచున్నవో' యను (తై3.1) శ్రుతి మొదలగునవి. "దానిని దెలిసికొనుము. అదియే బ్రహ్మము" (తై3-1) అని ప్రత్యక్షముగ బ్రహ్మమునకు సాక్షాత్కర్మత్వమును ప్రదర్శించుచున్నవి. షష్టికి కర్మార్థమును జెప్పినపుడే ప్రత్యక్షముగ శ్రుతిబోధితమయిన బ్రహ్మముయొక్క సాక్షాత్కర్మత్వము సూత్రమునందుగూడ ననుగతమగును. [అనగా షష్టికి కర్మార్థత్వము చెప్పినపుడే శ్రుతిసూత్రముల రెండింటికిని నైకరూప్యము గల్గును.] గనుక "బ్రహ్మణః" యను షష్టికి కర్మార్థత్వమే గ్రహింపవలెను.

. జ్ఞాతుమిచ్ఛా. జిజ్ఞాసా. అవగతిపర్యంతం జ్ఞానం సన్వాచ్యాయా ఇచ్ఛాయాః కర్మఫలవిషయత్వాదిచ్ఛాయాః. జ్ఞానేన

అ॥ జిజ్ఞాసా యనుపదమున కర్థవిచారణము చేయుచున్నారు.

తెలిసికొనుటకు కోరిక జిజ్ఞాసయనబడును. [జిజ్ఞాసా యనుచోట 'జ్ఞా' యనునది ధాతువు. జ్ఞాయను ప్రకృతికి ఇచ్ఛార్థకమగు సన్ ప్రత్యయమును జేర్చినపుడు జిజ్ఞాసా యను రూపమేర్పడుచున్నది. ప్రకృతమున దెలికొన దగినది బ్రహ్మము గనుక నది 'జ్ఞా' యను సకర్మక్రియకు కర్మయగుచున్నది. ఫలమును గోరినపుడిచ్ఛజనించును, ప్రకృతమున

జిజ్ఞాస బ్రహ్మజ్ఞానము సన్‌శబ్దవాచ్యమగు నిచ్ఛకు ఫలమగుచున్నది. [బ్రహ్మజ్ఞాన మిచ్ఛకు విషయమగుచున్నది యని యర్థము. అవగతి యన జ్ఞానము.] ఇచ్ఛకు ఫలమే విషయముగనుక బ్రహ్మసాక్షాత్కారపర్యంతమగు జ్ఞానము సన్ ప్రత్యయబోధితమగు నిచ్ఛకు కర్మయగుచున్నది. ప్రమాణభూతమగు జ్ఞానముచే నిట్టిబ్రహ్మమును బొందుట కందరు గోరుదురు. బ్రహ్మావగతియే పురుషులచే నభ్యర్థింపబడుచున్నది. సర్వసంసారమునకు మూలకారణమగు నవిద్య మొదలగు ననర్థముల బ్రహ్మసాక్షాత్కారము సమూలముగ తొలగింపగలదు. అందువలన బ్రహ్మము జిజ్ఞాసితవ్యమగుచున్నది.

హి ప్రమాణేనావగంతు మిష్టం బ్రహ్మ. బ్రహ్మావగతిర్హి పురు

[అథాతో బ్రహ్మజిజ్ఞాసా యనునది క్రియలోపించిన వాక్యమగుటచే యుక్తమగు క్రియ నధ్యాహారముజేసి వాక్యపూరణము జేయవలయును. 'కర్తవ్యా' యనుపద మధ్యాహారముచేయబడుచున్నది. కర్తవ్యా యన 'చేయబడదగినది' యని యర్థము. బ్రహ్మ యొక్క జ్ఞానమునం దిచ్ఛ చేయబడదగినదని వాక్యార్థ ముపపన్నమగుచున్నది. ఇచ్ఛ క్రియావిషయము గాదుగనుక నాపాతముగ నర్థసమన్వయ మగుటలేదు. కాని యిటుల సమర్థింపబడుచున్నది.(1)"ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః" (బృ 4–6–6) యను వాక్యమునందు వినబడు శ్రోతవ్యః మన్తవ్యః నిదిధ్యాసితవ్యః యను మూడు పదములచివరనున్న తవ్య ప్రత్యయములు విధి పరములు. విధిబోధకమగు నీవాక్యము 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' యనుసూత్రమునకు విషయవాక్యము. శ్రుతిసిద్ధము విధిబోధకమునగు విషయవాక్యమునకు స్మృతిరూపమగు జిజ్ఞాసా సూత్రమునకును సమానార్థకత్వము కల్పించుటకు సూత్రము నందుగూడ తవ్యప్రత్యయోపేతమగు కృఞ్ ధాతురూపమగు కర్తవ్యాయనుపదము నధ్యాహారము సేయుట యవసరము. అపుడు జిజ్ఞాసాయనుస్థలమున ప్రకృత్యర్థఫలము జ్ఞానము. ప్రత్యయార్థమగు నిచ్ఛ జనించినపుడు బ్రహ్మవిషయిక విచారణము చేయబడుచున్నది. విచారణచే బ్రహ్మ

సూత్రవాక్య పూరణము.

కర్తవ్యాయను పదముచే వాక్యపూరణము.

షార్థః. నిశ్శేషసంసారబీజావిద్యాద్యనర్థనిబర్హణాత్.

జ్ఞానఫలము లభించుచున్నది గనుక బ్రహ్మజ్ఞానేచ్ఛాసాధ్య మయిన విచారణ చేయవలయునని యధ్యాహృతము విధి బోధకమునగు కర్తవ్యాయనుపదమున కర్థబోధ చేయబడు చున్నది. ఇట్టివాక్యపూరణము అర్థకల్పనముగూడ క్లిష్టముగ కాన్పించుచున్నది.

శ్రోతవ్యశ్రుతి నీసూత్రమునకు విషయవాక్యముగ గ్రహించుటయే యిట్టి క్లిష్టతకు కారణముగ కాన్పించు చున్నది. (2) జిజ్ఞాసాసూత్రమునకు విషయవాక్యమెద్దియో విచారింపనగును. వరుణుడు బ్రహ్మజిజ్ఞాసాచోదితుడగు తన కుమారునికి "యతో వా ఇమాని భూతాని" యను మొదలగు బ్రహ్మము యొక్క తటస్థలక్షమును జెప్పి "తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మ" (తై 3.1) పూర్వోక్తలక్షణాక్షిలత మగునదియే జిజ్ఞాసితవ్యమగు బహ్మము, దానిని దెలిసికొన నిచ్ఛయింపుమని బోధించెను. ఈ యుపదేశమునే "తపసా విజిజ్ఞాసస్వ" యని మఱిమూడు పర్యాయములు బలపఱచెను. వరుణోపదేశమునకును ప్రకృత సూత్రమునకును బ్రహ్మయే జ్ఞానవిషయము. అద్ధియే వరుణోప దేశమునందు వినవచ్చుచున్నది. వరుణోపదేశమునందలి జిజ్ఞాసాపదమునే సూత్రకారులు తమ ప్రథమ సూత్రమున వాడినట్లు "శ్రుత్యైనుగమాచ్ఛ" యను సంగ్రహవాక్యవివ రణమునుబట్టి దెలియవచ్చుచున్నది. "యతో.వా ఇమాని

సూత్రవిషయ వాక్యము.

భూతాని ఇతి ప్రత్యక్షమేవ బ్రహ్మణో జిజ్ఞాసాకర్మత్వం ధర్శయన్తి" యను వాక్యముచే భాష్యకారులు బ్రహ్మకు జిజ్ఞాసాకర్మత్వమును సాధించిరి. షష్ఠ్యర్థ విచారణకు వలెనే జిజ్ఞాసాపదార్థనిశ్చయమునకుగూడ వరుణోపదేశవాక్యమునే ప్రమాణముగ గ్రహించిరి. భృగుజిజ్ఞాస్యమగు బ్రహ్మమే ప్రథమసూత్రజిజ్ఞాస్యమగు బ్రహ్మ మగుచున్నది. శ్రుతి సూత్రముల రెంటియందును పదములయొక్కయు వాక్యముల యొక్కయు అనురూప్యము కాన్పించుచున్నది. ఉభయస్థలములయందు బ్రహ్మముయొక్క జిజ్ఞాసాకర్మత్వము సిద్ధమగుచున్నది. ఇంతియ కాదు "తచ్చ కర్మణి షష్ఠీపరిగ్రహే సూత్రేణానుగతం భవతి" యనువాక్యమునందు కర్మణి షష్ఠ్యర్థమును పరిగ్రహించినపుడే శ్రుతివాక్యము సూత్రముచే ననుగతమగుచున్నదియని "యద్బ్రహ్మ తద్విజిజ్ఞాసస్వ" యనువాక్యమే యీసూత్రమునందు సూత్రకారు లనుసరించిరని భాష్యకారులు సూచించియున్నారు. కనుక ప్రత్యక్షముగ కాన్పించుచున్న "తద్విజిజ్ఞాసస్వ" యను వాక్యమును వదలి దూరముగనున్న శ్రోతవ్యశ్రుతిని విషయవాక్యముగ గ్రహించుట ప్రయాసమాత్ర మగుచున్నట్లున్నది. తద్విజిజ్ఞాసస్వ యనువాక్యమే సూత్రమునకు విషయవాక్యమయినపుడీక్లిష్టకల్పనమున కవసరము లేదు.

(3) మఱియు 'శ్రోతవ్యః' యిత్యాదులయందు వివబడు తవ్యప్రత్యయములు విధిపరములుగావు. బ్రహ్మవిషయకా

వేదాంతముల యందలివిధి చ్ఛాయామాత్రము

జ్ఞాననివారణమున కివి సాధనములుగాని సాక్షాత్కార సాధనములు గావు. సాక్షాత్కారము సాధనసాధ్యము గాదని "నాధికారార్థః యను యశ్ద్ధార్థప్రకరణమున భాష్యకారులు నిర్ధారణ జేసియున్నారు. బ్రహ్మకు నియోగవిషయత్వము "బ్రహ్మచోదనా తు పురుషమవబోధయత్యేవ కేవలం" అనువాక్యమునందు నిషేధింపబడినది. తైత్తిరీయ వార్తికము 608-648 శ్లోకములయం దీవిషయము విస్తరింపబడినది.(4) శ్రోతవ్యః ఇత్యాదిపదత్రయము విధిపరమయినచో వానితో సమానప్రతిపత్తిని వాడబడిన ద్రష్టవ్యపదము గూడ విధిపరము గావలసివచ్చును. సాక్షాత్కారము నియోగవిషయమనుట సిద్ధాంతవిరోధము భాష్యవిరోధము గూడ నగును.

(5)సాధనచతుష్టయ సంపత్తివలెనే శ్రవణాదులుగూడ సాక్షాత్కారమునకు పూర్వవృత్తములై ముముక్షులక్షణమును దెలియచేయును. వేదాంతములయందు వినబడు లిఙ్లోట్తవ్య ప్రత్యయములు విధిపరములుగావనియు మనుజుని స్వాభావికమగు ప్రవృత్తిని మరల్చుటయందే వాని తాత్పర్యమనియు, విధివాక్యములన్నియు విధిచ్ఛాయామాత్రము లగుచున్నవనియు "తద్విషయే శ్రూయమాణా లిఙ్ఙాదయోఽ నియోజ్యవిషయత్వాత్కుంఠీభవన్త్యుపలాదిషు ప్రయుక్తక్షురతైక్ష్ణ్యాదివత్, అహేయానుపాదేయ

వస్తువిషయత్వాత్. ఆత్మా వాఽరే ద్రష్టవ్యః శ్రోతవ్యః ఇత్యాదీని విధిచ్ఛాయాని వచనాని; స్వాభావిక ప్రవృత్తి విషయవిముఖీకరణార్థానీతి బ్రూమః" యని భాష్యకారులు సమన్వయాధికరణమున వేదాంతములయందు వినవచ్చు విధివాక్యముల యర్థనిర్ణయము జేసిరి. కనుక శ్రోతవ్యశ్రుతి కంటె వరుణోపదిష్టవాక్యమునే జిజ్ఞాసాసూత్రమునకు విషయవాక్యముగ గ్రహించుట సమంజసతరము, అందుచేతనే తస్మాద్బ్రహ్మ జిజ్ఞాసితవ్యమని సూత్రకారులు జిజ్ఞాసితవ్యపదమును వాడినారు.

కాని(6) భాష్యకారులే 'తస్మాద్యథోక్తసాధన సంపత్త్యనంతరం బ్రహ్మజిజ్ఞాసా కర్తవ్యా" అని కర్తవ్యపదమును వాడినారు. భాష్యకారులు వాడిన కర్తవ్యపదమునకు వారి యభిప్రేతార్థమున కనుకూలముగ నర్థకల్పనము చేయవలెను. బ్రహ్మ మనధికారవిషయము, నిత్యము సాక్షాత్కార్యము. వేదాంతములయందు వినబడు విధివాక్యములన్నియు విధిచ్ఛాయామాత్రములని కంఠోక్తిగ చాటిన భాష్యకారులిచట కర్తవ్యపదమును విధ్యర్థమున వాడినారనుట సహేతుకము గానేరదు. కర్తవ్యపదముగూడ విధిచ్ఛాయామాత్రార్థ వాక్యములతో సజాతీయమై తదనురూపముగ నర్థబోధకము కావలయునుగాని తదన్యము గానేరదు. క్రియయందలి తవ్య ప్రత్యయము నిరర్థకమైనచో మిగిలియుండు ప్రకృతి కేవల

భాష్యమునందలి కర్తవ్యశబ్దము

భావార్థబోధకమగును. (7) ఇచ్ఛయనునది శ్రద్ధ ధ్యానము మొదలగువానివలె మానసికక్రియగూడగాదు. శ్రద్ధాకర్తవ్యం ధ్యానం కర్తవ్యం అనుప్రయోగములవలె ఇచ్ఛాకర్తవ్యా యనుప్రయోగము భాషయందు కాన్పించుటలేదు. (8) ఇచ్ఛ యనునది యిాప్సితార్థజ్ఞానజన్యమగు నొక మానసికవృత్తి. జానాతి, ఇచ్ఛతి, యతతే యనుచోట ఇచ్ఛతియను క్రియా పదము మానసికవృత్తినిమాత్రము దెలియజేయునుగాని మానసికక్రియను దెలియజేయదు.

భవతియనివాక్య పూరణము.

కనుక భవతి యనుక్రియచే బ్రహ్మజిజ్ఞాసాసూత్రవాక్య మును పూరింపనగును. అథశబ్దార్థమగు సాధనచతుష్టయసంప త్త్యనంతరము కర్మచిత లోకములవలె పుణ్యా చితలోకము లనిత్యములు, బ్రహ్మ నిత్యము నగుటంజేసి బ్రహ్మమును దెలిసికొననిచ్ఛ స్వాయ ముగ గల్గుచున్నది యని సూత్రమున కర్థసమన్వయ మగు చున్నది. ఇష్టతమము పరము నగుసాక్షాత్కారముయొక్క ఫలము తెలిసినవానికి ఇచ్ఛ అప్రయత్నముగ గల్గుట సహ జము. వాచస్పతిమిశ్రులు బ్రహ్మజిజ్ఞాసా భవతి యనియే వాక్యపూరణము చేసినారు. సూత్రమునందలి పదాక్షరసమన్వ యమునుబట్టి ఈవిధనమున వాక్యపూరణము చేసినను, తెలిసి కొనగోరిన బ్రహ్మము విచారణ చేతనే లభించును గనుకను, అట్టివిచారణ జిజ్ఞాసలేనిది లభించదుగనుకను, జిజ్ఞాసా చోదితమగు విచారణ అవశ్యము కర్తవ్యమగుచున్నదియని

తస్మాద్బ్రహ్మ జిజ్ఞాసితవ్యమ్.

పూ. పక్షీ: తత్పునర్బ్రహ్మ ప్రసిద్ధమప్రసిద్ధం వా స్యాత్; యది ప్రసిద్ధం న జిజ్ఞాసితవ్యం. అథాప్రసిద్ధం నైవ శక్యం జిజ్ఞాసితుమితి ।

సిద్ధాంతి : ఉచ్యతే - అస్తి తావన్నిత్యశుద్ధబుద్ధ ముక్తస్వభావం సర్వజ్ఞం సర్వశక్తిసమన్వితం బ్రహ్మ. బ్రహ్మశబ్దస్య హి వ్యుత్పాద్య

అర్థమునుబట్టి కర్తృవ్యపదము నధ్యాహారము చేయుటగూడ సుస్థమే అగుచున్నది.

అ॥ ఇట్లు విజ్ఞాస్యమగు బ్రహ్మముయొక్క విచారణ శంకాపూర్వముగ నారంభింపబడుచున్నది.

పూ. పక్షి. జిజ్ఞాసితవ్యమగు బ్రహ్మము ప్రసిద్ధమో అప్రసిద్ధమో గావలెను. ప్రసిద్ధమయిన జిజ్ఞాసితవ్యము గానేరదు. అప్రసిద్ధమయినచో నద్దాని దెలిసికొనగోర శక్యము గాదుగదా! అనుభూతవిషయమునం దిచ్ఛగలుగునుగాని భూతవిషయమునందు గలుగదు.

అ॥ సిద్ధాంతి - చెప్పబడుచున్నది.

(1) బ్రహ్మమనునది గలదు. అది నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావము సర్వజ్ఞము, సర్వశక్తిసమన్వితము. [దేశకాల వస్తువులచే పరిమితము కాకుండుట నిత్యత్వము. ఇందువలన నశ్వరము లగు దుఃఖము తొలగుచున్నది. అవిద్యాదిదోషములలేమి శుద్ధత్వము. ఇందువలన దేహాద్యుపాధిసంబంధమగు దుఃఖము తొలగింపబడుచున్నది. జాడ్యరాహిత్యము బుద్ధత్వము ఇందువలన పరాధీనముకాని ప్రకాశానందస్వరూపము తెలి

మానస్య నిత్యశుద్ధత్వాదయోఽర్థాః ప్రతీయంతే, బృహతేర్ధాతోరర్థానుగమాత్, సర్వస్యాత్మత్వాచ్చ బ్రహ్మాస్తిత్వప్రసిద్ధిః. సర్వో హ్యాత్మాస్తిత్వం ప్రత్యేతి, న 'నాహమ'స్మీతి. యది హి నాత్మాస్తిత్వ

యుచున్నది. బంధాభావము ముక్తత్వము. అనగా దేహధర్మములగు జన్మజరామరణాది దుఃఖములు లేనిది యని యర్థము. ఇది బ్రహ్మము యొక్క నిరుపాధిక మగు స్వరూపలక్షణము, అవిద్యోపాధికమగు కూటస్థలక్షణము సర్వజ్ఞము సర్వశక్తిసమన్వితమను శబ్దములచే చెప్పబడుచున్నది. ఈ రెండు విశేషణములు బ్రహ్మముయొక్క జగత్కారణత్వమును చూపుచున్నవి.]

(2) బ్రహ్మశబ్దముయొక్క వ్యుత్పత్త్యర్థముచేగూడ నిత్యశుద్ధబుద్ధముక్తత్వాద్యర్థములే యనుగతము లగుచున్నవి.

బ్రహ్మశబ్ద వ్యుత్పత్త్యర్థము.

బ్రహ్మశబ్దార్థము బృహియను ధాత్వర్థము ననుసరించుచున్నది. బృహియను ధాతువునకు నిరవధికమహత్వ మర్థము. [అనగా దేశకాలవస్తువులచే నెంతమాత్రము పరిమితముకానిదియని తాత్పర్యము. అనంతమగునది నిత్యము. నిత్యమగునది అవిద్యాదిదోషాదూషితముగనుక శుద్ధము. నిరతిశయమహత్వమగుటచే నితరానపేక్షితమగు ప్రకాశరూపము బుద్ధత్వము; అవిద్యారాహిత్యముచే ముక్తత్వము. నిరతిశయమహత్వరూపమున కవిద్యచే సర్వజ్ఞత్వ సర్వశక్తిమత్త్వాదులు గల్పింపబడుచున్నవి. ఇట్లు ధాత్వర్థముచేతనే

ప్రసిద్ధిస్స్యాత్, సర్వో లోకో 'నాహమ'స్మీతి ప్రతీయాత్. ఆత్మా చ బ్రహ్మ ।

పూ. పక్షీ: యది లోకే బ్రహ్మాత్మత్వేన ప్రసిద్ధమస్తి, తతో జ్ఞాతమేవేత్యజిజ్ఞాస్యత్వం పునరాపన్నం ।

బ్రహ్మముయొక్క స్వరూప తటస్థ లక్షణములు దెలియు చున్నవి.]

(3)సర్వజనమున కాత్మస్వరూపమున బ్రహ్మాస్తిత్వము సుప్రసిద్ధము. ప్రతిమనుజుడు తానున్నట్లే దలంచుచున్నాడు గాని లేనట్లు తలంచుటలేదు. [ఆబాలగోపాలము ప్రతిమను జుడు తనను 'నేను' అని జెప్పుకొనును. ఆత్మాస్తిత్వము సుప్రసిద్ధము గానిచో ప్రతి మనుజుడు తాను లేనట్లె దెలిసికొనవలసి వచ్చును. ఈవిధముగ దెలియబడు ఆత్మయే బ్రహ్మము అగుటచే బ్రహ్మము సుప్రసిద్ధము.]

బ్రహ్మము సుప్రసిద్ధము.

అ॥ బ్రహ్మము ప్రసిద్ధమయినచో గలుగు నాపత్తి చెప్పబడుచున్నది.

పూ. పక్షి: లోకమునందు బ్రహ్మమాత్మరూపమున బ్రసిద్ధ మయినచో జ్ఞాతవస్తువగుటచే నది జిజ్ఞాస్యమే గాకపోవునను నాక్షేపణ తిరిగి సంప్రాప్తమగుచున్నది.

న, తద్విశేషంప్రతి విప్రతిపత్తేః. దేహమాత్రం చైతన్యవిశిష్టమాత్మేతి ప్రాకృతా జనా లోకాయతికాశ్చ ప్రతిపన్నాః. ఇంద్రియాణ్యేవ చేతనాన్యాత్మేత్యపరే. మన ఇత్యన్యే. విజ్ఞానమాత్రం క్షణికమిత్యేకే, శూన్యమిత్యపరే, అస్తి దేహాదివ్యతిరిక్తస్సంసారీ కర్తా భోక్తేత్యపరే, భోక్తైవ కేవలం న కర్తేత్యేకే, అస్తి

---

(4) బ్రహ్మము అహమాస్పదమగు జీవాత్మభావమున సుప్రసిద్ధమయినను దాని విశేషస్వరూపమునుగూర్చి విప్రతిపత్తులు గలవు. చైతన్యవిశిష్టమగు దేహముమాత్రమే బ్రహ్మమని ప్రాకృతజనులును లోకాయతికులును తలంచుచున్నారు.

బ్రహ్మవిశేష స్వరూపమునుగూర్చి విప్రతిపత్తులు.

[ప్రాకృతజనులన శాస్త్రసంస్కారములేక ప్రత్యక్షమే ప్రమాణముగ గ్రహించువారు. లోకాయతికులన పృథివ్యాదిభూతచతుష్టయమే తత్త్వమనివాదించు చార్వాకులు.] చక్షురాదీంద్రియములు చేతనవిశిష్టములు. అవియే యాత్మయని లోకాయతికులలో కొందరు. వీరిలో మరికొందరు మనస్సు ఆత్మయందురు. [అహం అను జ్ఞానమునకు మనస్సే విషయము, అది చేతనమని వారిమతము.] బౌద్ధులలో నొకరగు యోగాచార్యులు క్షణికమగు విజ్ఞాన మాత్మయందురు. వీరలలో మరికొంద రాత్మ శూన్య మందురు. [వీరు మాధ్యమికులు, సుషుప్తియందు విజ్ఞానము లేకుండుటచేతను, అహం అనుజ్ఞాన మకస్మాత్తుగ జనించుటచేతను, కారణము లేక బహిర్గతమగు విషయము పారమార్థికము కాకపోవుటచేతను ఆత్మ శూన్యమని వీరివాదము] శరీరముకంటె విల

తద్వ్యతిరిక్త ఈశ్వరస్సర్వజ్ఞస్సర్వశక్తిరితి కేచిత్, ఆత్మా స భోక్తృ రిత్యపరే, ఏవం బహవో విప్రతిపన్నా యుక్తివాక్య తదాభాసస మాశ్రియాస్సంతః. తత్రావిచార్య యత్కించిత్ ప్రతిపద్యమానో

క్షణంపై కర్తయు, భోక్తయు సంసారియు నగునాత్మ యొకటి యున్నదని నైయ్యాయికులు బల్కుదురు. ఆత్మ కేవలము భోక్తయేగాని కర్తకాదని మరికొందరు. దేహాదిభిన్నుడు భోక్తకంటె భిన్నుడు, సర్వజ్ఞుడు సర్వశక్తియుతుడు నగు నీశ్వరు డాత్మయని తదన్యులు. ఆత్మ భోక్త కాదని తదితరులు.] ఈవిధముగ ననేక విప్రతిపత్తులు గలుగుచున్నవి.

ఈవిధముగ బహుమంది యుక్త్యాభాసలను వాక్యాభాసలను ఆశ్రయించినవారలయి విప్రతిపత్తులకు లోనగుచున్నారు [యుక్తివలె పైకి కాన్పించుచు విమర్శనాక్షమములుగానివి యుక్త్యాభాసములు. ప్రమాణవాక్యములను ప్రకరణమును వదలి యథార్థముగ గ్రహించి వాదము చేయుట వాక్యాభాసము.]

విప్రతిపత్తులను విచారింపక వానియం దేద్దియో యొక దానిని గ్రహించినవాడు నిఃశ్రేయసమునుండి యడ్డగింపబడుట యేగాక అనర్థముగూడ జెందును. అందువలన బ్రహ్మజిజ్ఞాసోదాహరణముద్వారా తెదవిరుద్ధయుక్తి శాస్త్ర సహాయసంపన్నము

బ్రహ్మవిచార్యము

నిఃశ్రేయసోపకారకమ్ము నగు వేదాంతవాక్య మీమాంస ప్రస్తావింప బడుచున్నది. [వేదాంతశాస్త్రము శ్రుతిసమ్మతమగు తర్కశాస్త్రాత్మకము.

ఃశ్రేయసాత్ ప్రతిహన్యేతానర్థం చేయాత్. తస్మాద్బ్రహ్మజిజ్ఞాసోపన్యాసముఖేన వేదాంతవాక్యమీమాంసా తదవిరోధితర్కోపకరణా నిశ్శ్రేయసప్రయోజనా ప్రస్తూయతే ।

అవసరమయినపుడు వేదాంతముల కవిరుద్ధమగు నితర తర్కసహాయముగూడ తీసికొనబడును.

అధికరణసంక్షిప్తార్థము ! అథశబ్దమానంతర్యార్థకము. సాధనచతుష్టయ సంపత్త్యనంతరమని తాత్పర్యము. అతఃశబ్దము హేత్వర్థకము. కర్మసంపాదితఫల మనిత్యము. బ్రహ్మజ్ఞానముచేతనే నిఃశ్రేయసావాప్తి కలుగుచున్నది కనుక బ్రహ్మజ్ఞాన మవసరమగుచున్నది. బ్రహ్మముయొక్క జిజ్ఞాస బ్రహ్మజిజ్ఞాస. తెలుసుకొనుటకుకోర్కె జిజ్ఞాస. బ్రహ్మజ్ఞానము ప్రధానము. అది తెలిసిన దానికిసంబంధించిన దంతయు తెలియదగును. ఈ యర్థము శ్రుతి ననుసరించుచున్నది. సంపూర్ణమగు జ్ఞానముగలుగువరకు జిజ్ఞాస యుండును. బ్రహ్మజ్ఞానము పురుషార్థసాధకము. బ్రహ్మజిజ్ఞాసా యనువాక్యమును భవతి యనుక్రియచే పూరింపదగును. బ్రహ్మ ఆత్మస్వరూపమున సుప్రసిద్ధము. నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావము బ్రహ్మశబ్దమునకు వ్యుత్పత్త్యర్థముగూడ నిదియే యగుచున్నది. కాని బ్రహ్మమును గూర్చి యనేక విప్రతిపత్తులుగలవు కనుక నది విచార్యమగుచున్నది.

---

(2) జన్మాద్యధికరణమ్ సూ. 2

బ్రహ్మ జిజ్ఞాసితవ్యమిత్యుక్తం. కింలక్షణం పున స్తద్బ్రహ్మేత్యత ఆహ భగవాన్ సూత్రకారః ।

జన్మాద్యస్యయతః (2)

జన్మోత్పత్తిరాదిరస్యేతి తద్గుణసంవిజ్ఞానో బహువ్రీహిః. జన్మస్థితిభంగం సమాసార్థః. జన్మనశ్చాదిత్వం శ్రుతినిర్దేశాపేక్షం

జన్మాద్యధికరణము

విషయవాక్యము	యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ప్రయంత్యభిసంవిశంతి. (తై. 3-1)
సంశయము -	ఇచట వినబడులక్షణము బ్రహ్మలక్షణమగునా ? కాదా ?
పూర్వపక్షము -	కాదు.
సిద్ధాంతము -	అగును.

అవలోకనీయ శ్రుతివాక్యములు :- (తై. 3-1)

అ॥ పూర్వోత్తరాధికరణములకు గల సంబంధము తెలియజెప్పి రెండవసూత్రమును పఠించుచున్నారు.

యతః = ఏ బ్రహ్మమువలన అస్య ఈజగత్తునకు జన్మ ఆది = సృష్టిస్థితిలయములు కలుగుచున్నవో అది బ్రహ్మము.

(1) ఈ ప్రపంచ ముత్పత్తియే ఆదిగా గలిగియున్నది జన్మస్థితిభంగములు జన్మాదియను సమాసమున కర్థము. జన్మస్థితిభంగములలో జన్మము మొదటిదియని శ్రుతినిర్దే

వస్తు వృత్తాపేక్షం చ. శ్రుతినిర్దేశస్తావత్ యతో వా ఇమాని భూతాని జాయన్తే" (తై. 3-1) ఇత్యస్మిన్ వాక్యే జన్మస్థితిప్రలయానాం క్రమదర్శనాత్ వస్తువృత్తమపి జన్మనా లబ్ధసత్తాకస్య ధర్మిణః స్థితిప్రలయసంభవాత్ ।

అస్యేతి ప్రత్యక్షాదిసన్నిధాపితస్య ధర్మిణ ఇదమానిర్దేశః. షష్ఠీ జన్మాదిధర్మసంబంధార్థా. యత ఇతి కారణనిర్దేశః అస్య జగతో నామరూపాభ్యాం వ్యాకృతస్యానేకకర్తృభోక్తృసంయుక్తస్య ప్రతినియతదేశకాలనిమిత్తక్రియాఫలాశ్రయస్య మనసాప్యచింత్యరచ

శమువలనను వస్తువుయొక్క యునికినిబట్టియు గూడ దెలియుచున్నది. దేనివలన నీభూతములు బుట్టుచున్నవో యను జన్మాది తైత్తిరీయక వాక్యమునందు (3-11) జన్మస్థితి ప్రలయములు మూడును క్రమముగ నుదాహరింపబడినవి. (2) వస్తుగతిగూడ నటులనే యున్నది, ఏవస్తువుకయినను బుట్టినతరువాతనే యునికియు ప్రలయము సంభవించును.

ప్రత్యక్షము అనుమానము మొదలగు ప్రమాణషట్కముచే దెలియబడుచు, ఇదంశబ్దముచే నిర్దేశింపబడుచున్న జగత్తు అస్య అనుపదముచే బేర్కొనబడుచున్నది. అస్య యను షష్టివిభక్తిచే జన్మాదు లీజగత్సంబంధము లని యర్థము.

అస్యయతః శబ్దములు.

యతః దేనివలన అను శబ్దముచే జగజ్జన్మాద్యుల కారణ ముదాహరింపబడుచున్నది. [బ్రహ్మము జగత్కారణమనుటచే ప్రధానాదీతరకారణము లపాస్తములగుచున్నది.]

నారూపస్య జన్మస్థితిభంగం యతస్సర్వజ్ఞాత్సర్వశక్తేః కారణా ద్భవతి తద్బ్రహ్మేతి వాక్యశేషః. అన్యేషామపి భావవికారాణాం త్రిష్వేవాంతర్భావ ఇతి జన్మస్థితినాశానామిహగ్రహణం. యాస్క పరిపఠితానాంతు. 'జాయతేఽస్తీ' త్యాదీనాం గ్రిహణే తేషాం

ఈ జగత్తు నామరూపములచే వ్యాకృతమగుచున్నది. [మృత్తికయే యొక ప్రత్యేకరూపమున కాన్పించుచు ఘట మను పేరు సబిలువబడుచున్నట్లు] బ్రహ్మమే జగత్తను నామ రూపములచే సభివ్యక్తమగుచున్నది.

సూత్రి వాక్యపూరణము.

ఈప్రపంచ మనేకకర్తలతోను భోక్తల తోను గూడుకొనియున్నది. ప్రపంచమునందలి ప్రతి కర్మయు నియతమగు దేశము కాలము నిమిత్తమగు, క్రియా ఫలములను గలిగియున్నది. [కృష్ణసార మొక దేశము ననే గలదు. కోకిలారావములు వసంతర్తువునందు మాత్రమే గల్గును. నవాంబుదధ్వాననిమిత్తముగ బలాకగర్భ ముత్పన్న మగును. కొందఱు సుఖము, మరికొందరు దుఃఖము ననుభ వించుచున్నారు.] ఈవిధముగ జన్మస్థితిభంగరూపమగు ప్రపంచ నిర్మాణమతి చిత్రము. అది ఆకస్మికముగ బుట్టనేరదు. దాని కొకకారణ ముండితీరవలయును. ఆకారణము సర్వజ్ఞము. సర్వశక్తిమంతముగూడ గావలయును. అట్టి యేకారణము వలన నీప్రపంచము బుట్టుచున్నదో అదియే బ్రహ్మమని సూత్రివాక్యపూరణమగుచున్నది.

వృద్ధి, పరిణామము అపక్షయములను నితరకారణములు

జగతః స్థితికాలే సంభావ్యమానత్వాన్మూలకారణాదుత్పత్తిస్థితినాశా జగతో న గృహీతాస్స్యురిత్యాశంక్యేత, తన్మా శంకిష్టేతి యోత్పత్తిః బ్రహ్మణః కారణాత్ తత్రైవ స్థితిః ప్రళయశ్చ తే గృహ్యంతే. న యథోక్తవిశేషణస్య జగతో యథోక్తవిశేషణ

జన్మస్థితిలయములయం దిన్తర్భాగములగుటం జేసి యీమూడింటినే యిచట సూత్రకారులు గ్రహించిరి [వృద్ధి జన్మములలో చేరును. తంతువుల నుంచి పటముత్పన్న మగుచున్నది. పరిణామ మస్తిత్వములో నవగత మగుచున్నది. సువర్ణపరిణామమే కటకమకుటాదులు. అవయవములు హ్రస్వములగుట నాశనము జన్మస్థితిభంగములను మూడు లక్షణములను గ్రహించినపుడే "యతో వా ఇమాని భూతాని" (తై 3-1) యను శ్రుతివాక్యమునం దుదాహరింపబడిన బ్రహ్మము యొక్క. మూలకారణత్వము బుద్ధికి స్ఫురించును.] నిరుక్తకారుడగు యాస్కునిచే నిరూపింపబడిన 'జాయతే అస్తి వర్ధతే విపరిణమతే అపక్షీయతే నశ్యతి' యను నారువికారములను సూత్రకారులు గ్రహించినచో నవి జగత్తు స్థితికాలమునందు కాన్పించుచుండుటచే జగత్తుయొక్క యుత్పత్తిస్థితినాశనములు మూలకారణమువలన గలిగినట్లుదాహరింపబడ లేదను శంక గలుగకుండుటకై యుత్పత్తిస్థితినాశనములు మాత్రమిచట గ్రహింపబడినవి. [అస్తి జాయతే యను మొదలగు వికారముల గ్రహించినచో నిచట నీ యారును

జన్మాదులమూడి నే గ్రహించుటకు కారణము.

మీశ్వరం ముక్త్వాఽన్యతః ప్రధానాదచేతనాదణుభ్యో వాభావాద్వా సంసారిణో వోత్పత్త్యాది సంభావయితుం శక్యం. న చ స్వభావతః, విశిష్టదేశ కాలనిమిత్తానామిహోపాదానాత్. ఏతదేవానుమానం

జగదన్యః పతితవస్తువులతో సంబంధించినవగుటం జేసి యట్టి వికారముల యుత్పత్తిస్థితిలయములకు మాత్రమే బ్రహ్మము కారణమని దోచును. కాని జగదుత్పత్తిస్థితిలయములకు బ్రహ్మము కారణమని భాసింపకపోవచ్చును. ఇట్టి యాశంక కలుగకుండుటకై జన్మస్థితిలయములు గ్రహింపబడినవి.]

నామరూపాభ్యాం వ్యాకృతస్య యను మొదలగు నాలుగు విశేషణములతో గూడిన జగత్తుయొక్క యుత్పత్త్యాదులుసర్వజ్ఞత్వాదిలక్షణములు గల యీశ్వరునివలన కాక తదితరములు అచేతనములు నగు ప్రధానము పరమాణువులు, శూన్యము, సంసారియగు హిరణ్యగర్భుడు మొదలగువానివలన సంభవింపనేరవు. ప్రతికార్యమునకును ప్రత్యేకములగు దేశకాలనిమిత్తములు కారణములుగా గ్రహింపబడుటచేత ఆకస్మికముగ నవి గలిగినవనుటయు శక్యముకాదు. సంసారికంటె వ్యతిరిక్తుడగు నీశ్వరుని యస్తిత్వాదులు జగత్కారణమని యీశ్వరవాదు లనుమానప్రమాణముచే నూహించుచున్నారు. [ఇచట జగదుత్పత్త్యాదులకు బ్రహ్మముకంటె భిన్నమగు నయిదు కారణములుదాహరింపబడుచున్నవి. అందులో ప్రధానము మొదటిది.

ప్రధానాదులు జగత్కారణము కానేరవు.

సంసారివ్యతిరిక్తేశ్వరాస్తిత్వాదిసాధనమీశ్వరకారణవాదినోమస్యంతే.

పూ. పక్షీ : నన్విహాపి తదేవోపన్యస్తం జన్మాదిసూత్రే ।

సత్వరజస్తమోగుణాత్మకమగు ప్రధానముయొక్క సామ్యావస్థకు భంగము గలిగినపుడు జగదుత్పత్తి గలుగుచున్నదని సాంఖ్యసిద్ధాంతము. (2) పరమాణువులు జగత్కారణమని వైశేషికాదులు. (3) ఆదిపురుషుడు సంసారి అనగా జీవుడు నగు హిరణ్యగర్భుడు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు, అష్టవసువులు, ఇంద్రుడు ప్రజాపతి యను ముప్పదిముగ్గురు దేవతలు జగత్కారణమని మీమాంసకులు దలంచుచున్నారు. (4) శూన్యము జగత్కారణమని బౌద్ధులు. (5) జగత్తాకస్మికము తనంతటతాను బుట్టుచున్నదని స్వభావవాదు లూహించుదురు. ఇతరవాదములన్నియు వీనిలో నంతర్భాగములగుచున్నవి. ప్రధానాణువులచేతనములగుటచే జగత్కారణము కానేరవు. శూన్యమునుంచి హిరణ్యగర్భాదులు స్వయముగ సృష్టికార్యములై జగత్తులో నంతర్భాగములగుటచే జగత్కారణము కానేరరు. కార్యమసంభవము. స్వభావమనగా తనకు తాను కారణము కావలెను; లేక కారణములేక జగత్తు అకస్మాత్తుగబుట్టవలెను. ఈరెండు నసంభవములే. వేదాంతముల వదలిన కేవలానుమానముచే జగత్కారణత్వ మూహింపశక్యముగాదు.]

పూ. పక్షి: ప్రకృత సూత్రమునందుగూడ నీయనుమాన ప్రమాణముకాన్పించుచున్నదిగదా? [ఘటమను

సిద్ధాంతీ: న, వేదాంతవాక్యకుసుమగ్రథనార్థత్వాత్సూత్రాణాం. వేదాంతవాక్యానిహి సూత్రైరుదాహృత్య విచార్యంతే. వాక్యార్థవిచారణాధ్యవసాననిర్వృత్తాహి బ్రహ్మావగతిర్నానుమానాదిప్రమాణాంతరనిర్వృత్తా. సత్సు వేదాంతవాక్యేషు జగతో జన్మాదికారణవాదిషు తదర్థగ్రహణదార్ఢ్యాయానుమానమపి వేదాంతవాక్యావిరోధిప్రమాణం భవన్న నివార్యతే, శ్రుత్యైవచ సహాయత్వేన తర్కస్యాభ్యుపేతత్వాత్, తథాహి — 'శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్య' (బృ. హ. 2-4-5) ఇతి హి శ్రుతిః, 'పండితో

కార్యమునకువలె జగత్కార్యమునకుగూడ నొక కర్త యుండవలెను. మనస్సుచేతగూడ చింతింపశక్యముగానట్టి విచిత్ర రచనతో విలసిల్లు జగత్తుయొక్క కర్త సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు గావలయును. అట్టి యే జగత్కారణము గలదో యదియే బ్రహ్మమని యీసూత్ర మనుమాన ప్రధానమగుచున్నదిగాని శ్రుతి నాధారముచేసికొని యుండలేదు గనుక నీశ్వరకారణత్వమే సూత్రకారాభిప్రాయమనదగును.]

సిద్ధాన్తి: ప్రకృతిసూత్రమనుమానప్రమాణము నాధారము చేసికొని రచియింపబడలేదు. బ్రహ్మసూత్రములకు యుపనిషద్వాక్యములను కుసుమములను మాలగా కూర్చుటముఖ్యతాత్పర్యము. వేదాంతవాక్యములే యీసూత్రములయం దుదాహరింపబడి విచారింపబడుచున్నది. బ్రహ్మజ్ఞానము 'వేదాంతవాక్యార్థవిచారణచేతనే సిర్వహింపబడు

వేదాంతవాక్యములే సూత్రములకు ప్రమాణములు

మేధావీ గంధారానేవోపసంపద్యేతైవమేవేహాచార్యవాన్ పురుషో వేదేతి (ఛాందో 6-14-2) చ పురుషబుద్ధిసాహాయ్యమాత్మనో దర్శయతి. న ధర్మజిజ్ఞాసాయామివ శ్రుత్యాదయ ఏవ ప్రమాణం బ్రహ్మజిజ్ఞాసాయాం. కింతు శ్రుత్యాదయోఽనుభవాదయశ్చ యథా సంభవమిహ ప్రమాణం, అనుభవావసానత్వాత్, భూతవస్తు విషయత్వాచ్చ బ్రహ్మజ్ఞానస్య. కర్తవ్యేహి విషయే నానుభవా

చున్నదిగాని యనుమానప్రమాణముతచేగాని ప్రమాణాంతరము చేతగాని నిర్వహింపబడుటలేదు. వేదాన్తవాక్యములు జగత్తుయొక్క జన్మాదికారణములను బోధించుచున్నవి. అవిరుద్ధమగు అనుమానప్రమాణము వాని యర్థగ్రహణమును దృఢపరచుట కంగీకార్యమగుచున్నది. దానిని పరిత్యజించుట లేదు. శ్రుతిగూడ హేతువాదమును సహాయముగ గ్రహించుచున్నది.

"ఉపనిషద్వాక్యములు శ్రవణము చేయతగును, మననము చేయతగును. సంపూర్ణముగ ధ్యానము చేయ కోరతగును. (బృ 2-4-5) [శ్రవణము చేసిన విషయమును శ్రుతిసమ్మతమగు హేతువాదముచే విచారించుట మననము]. దొంగలచే కన్నులు గట్టబడి నట్టడవిలో వదలివేయబడిన పండితుడు మేధావియు నగువాడు బుద్ధియూహాదిసాహాయ్యముచే స్వీయమగు గాంధారదేశమును జేరిన ట్లాచార్యవంతుడగు పురుషుడు బ్రహ్మను దెలిసికొనగలడు. (ఛా 6-14-2) [గురూపదిష్టవిషయమును గ్రహింపగలవాడు అనుక్తవిషయమును

పేక్షాస్తీతి శ్రుత్యాదీనామేవ ప్రామాణ్యం స్యాత్పురుషాధీనాత్మలాభత్వాచ్చ కర్తవ్యస్య. కర్తుమకర్తుమన్యథా వా కర్తుం శక్యం లౌకికం వైదికం చ కర్మ. యథాఽశ్వేన గచ్ఛతి పద్భ్యామన్యథా వా న వా గచ్ఛతీతి. తథా 'అతిరాత్రే షోడశినం గృహ్ణాతి నాతిరాత్రే షోడశినం గృహ్ణాతి. 'ఉదితే జుహోత్యనుదితే జుహోతీ' తి విధిప్రతిషేధాశ్చాత్రార్థవంతస్స్యుః వికల్పోత్సర్గాపవాదాశ్చ. న తు వస్త్వే

యుక్తిబలముచే నూహింపగలవాడు మేధావి.] పైరెండువాక్యము లాత్మను గ్రహించుటకు పురుషబుద్ధి సహాయమగుటనుగూడ చూపుచున్నవి. ధర్మజిజ్ఞాసయందు శ్రుత్యాదులు మాత్రము ప్రమాణములు. బ్రహ్మజిజ్ఞాసయం దట్లు గాదు. బ్రహ్మజిజ్ఞాస కనుభవము పర్యవసానము గనుకను నయ్యాది భూతవస్తువిషయము గనుకను, శ్రుత్యాదులు అనుభవము అనుమానాది ప్రమాణములుగూడ యథాసంభవముగ ప్రమాణములగుచున్నవి. [బ్రహ్మము సిద్ధవస్తువు, సాక్షాత్కార్యము గనుక ననుభవవిషయ మగుచున్నది. ధర్మము క్రియాసాధ్యము] కర్తవ్యమగు విషయము పురుషాధనము గనుక యనుభవముతో పనిలేదు. శ్రుతులు మాత్రమచట ప్రమాణములు. కర్తవ్యమగు యాగాదికర్మవిధానమును శ్రుతులు బోధించుచున్నవి. వానిని దెలిసికొని యథాసంభవముగ పురుషుడు గర్మ నాచరింపగలడు. అతడు గర్మాచరణమునుగూర్చి స్వతంత్రుడు. ఇష్టానుసారము లౌకిక వైదిక గర్మలునాచరించుటకు ఆచరింపకుండుటకు నన్యథా నాచరించుటకునుగూడ నతడు స్వతంత్రుడు. అశ్వముమీదగాని,

పం నైవమస్తి నాస్తీతి వా వికల్ప్యతే. వికల్పనాస్తు పురుషబుద్ధ్యపేక్షాః. న వస్తుయాథాత్మ్యజ్ఞానం పురుషబుద్ధ్యపేక్షం. కిం తర్హి వస్తుతంత్రమేవ తత్. నహి స్థాణావేకస్మిన్ స్థాణుర్వా పురుషోఽన్యో వేతి తత్త్వజ్ఞానం భవతి. తత్ర పురుషోఽన్యో వేతి మిథ్యాజ్ఞానం. స్థాణురేవేతి తత్త్వజ్ఞానం వస్తుతంత్రత్వాత్. ఏవం భూత వస్తువిష

కాలినడకనగాని బోగలడు. పోకుండగూడనుండగలడు. అతిరాత్రమను క్రతువిశేషమునందు షోడశియను గ్రహమును గ్రహింపవచ్చును. గ్రహింపకపోవచ్చును. సూర్యోదయాత్పూర్వముగాని, పరమునగాని యగ్నిహోత్రము చేయవచ్చును. ఇట్లు విధులు ప్రతిషేధములు, వికల్పములు, సామాన్యశాస్త్రము, విశేషశాస్త్రముగూడ ధర్మజిజ్ఞాసయందుపయుక్తములగుచున్నవి. [వ్రీహిభిర్యవైర్వాజుహోతి యనునది వికల్పము అనగా వ్రీహులు యవలుగూడ హోమార్హములయినచోట నేదియో యొకదానిని గ్రహింపగల్గుట వికల్పము. 'న హింస్యాత్సర్వాభూతాని' భూతములను హింసింపరాదనుట సామాన్యశాస్త్రము. అగ్నిష్టోమమునందు పశువిశసనము చేయుట విశేషశాస్త్రము] బ్రహ్మవస్తు వున్నదా లేదాయని వికల్పాస్పదముగాదు. వికల్పము పురుషబుద్ధిని బట్టిసంభవించును. సిద్ధవస్తువుయొక్క యథాత్మ్యజ్ఞానము పురుషబుద్ధి నపేక్షింపదు. వస్తుజ్ఞానము దేని నపేక్షించుచున్నదన్న వస్తుస్వరూపమునే యాధారముచేసికొనియున్నది. ఒకస్థాణువునుజూచినపు డిది స్థాణువా, లేక పురుషుడా లేక మఱియొక

యాణాం ప్రామాణ్యం వస్తుతంత్రం. తత్రైవం సతి బ్రహ్మజ్ఞానమపి వస్తుతంత్రమేవ భూతవస్తువిషయత్వాత్।

పూ.పక్షి: నను భూతవస్తువిషయత్వే బ్రహ్మణః ప్రమాణాంతరవిషయత్వమేవేతి వేదాంతవాక్యవిచారణానర్థికైవ ప్రాప్తా।

టియా యను సందేహజ్ఞానము యథార్థజ్ఞానము గానేరదు. పురుషుడా, మఱియొకటియా యను జ్ఞానము మిథ్యాజ్ఞానమె యగును. స్థాణువేయనుజ్ఞానము ఉన్నవస్తువు నాధారముచేసి కొన్నందున తత్త్వజ్ఞాన మగుచున్నది. లోకానుభవ మిట్లుండ బ్రహ్మజ్ఞానముగూడ సిద్ధవస్తువు నాధారము చేసికొనుటవలన వస్త్వధీనమేయగుచున్నది. [సిద్ధవస్తువుయొక్క మిథ్యాజ్ఞానము జ్ఞాతలయొక్క బుద్ధినిబట్టి యుండును. యథార్థ జ్ఞానము వస్తువునుబట్టిగల్గుచున్నది. రజ్జువునందలి సర్పజ్ఞానము పురుషబుద్ధ్యధీనము. రజ్జుజ్ఞానము వస్త్వధీనము.]

పూ. పక్షి: బ్రహ్మజ్ఞానము భూతవిషయము. ప్రత్యక్షానుమానాది ప్రమాణాంతరములవలన దెలియుచున్నదిగనుక వేదాంత వాక్యవిచారణ మనవసరమగుచున్నదిగదా. [వేదాంతము లజ్ఞాతజ్ఞాపకములు. బ్రహ్మముభూత వస్తువు. జగత్తుయొక్క జన్మస్థితిభంగములచేనదియనుమానప్రమాణమువలన దెలియబడుచున్నది. ప్రమాణాంతరజ్ఞేయమగు విషయమునే వేదాంతము లనువదించుచున్నవి. మూలప్రమాణమును విచారింపవలయును. జగజ్జన్మాదిసూత్రము వేదాంత

ప్రకృతసూత్రము శ్రుతి నాధారము చేసికొనుచు.

సిద్ధాంతీ : న, ఇంద్రియావిషయత్వేన సంబంధాగ్రహణాత్. స్వభావతో బహిర్విషయవిషయాణీంద్రియాణి న బ్రహ్మవిషయాణి. సతి హీంద్రియవిషయత్వే బ్రహ్మణ ఇదం బ్రహ్మణా సంబద్ధం కార్యమితి గృహ్యేత. కార్యమాత్రమేవ గృహ్యమాణం కిం బ్రహ్మణా సంబద్ధం కిమన్యేన కేనచిద్వా సంబద్ధమితి న శక్యం నిశ్చేతుం. తస్మాజ్జన్మాదిసూత్రం నానుమానోపన్యాసార్థం, కిం తర్హి? వేదాంతవాక్యప్రదర్శనార్థం, కింపునస్తద్వేదాంతవాక్యం యత్సూత్రేణేహ లిలక్షయిషితం? 'భృగుర్వై

వాక్యము నాధారము చేసికొనక, అనుమానప్రమాణము నాధారముచేసికొనియున్నది. ఇది పూర్వపక్షభావము].

సిద్ధాంతి: వేదాంతవాక్యవిచారణమనవసరముగాదు. బ్రహ్మమింద్రియములకు విషయము కాకపోవుటవలన అనుమానాది ప్రమాణములతో నద్దానికి సంబంధము కుదురదు. [ప్రత్యక్షానుమానాదిప్రమాణవిషయములన్నియు చక్షురాదీంద్రియములచే గ్రహింపబడి జ్ఞేయములగుచున్నవి]. చక్షురాదీంద్రియములన్నియు వానికి విషయములగు రూపాదులను స్వభావముచేతనే గ్రహించుచున్నవి. కాని బ్రహ్మమునకు రూపాదిలింగములు లేనందున అది యింద్రియవేద్యము కానేరదు. బ్రహ్మమింద్రియములచే దెలియబడినపుడే పరిదృశ్యమానమగు నీజగత్తు బ్రహ్మకు సంబంధించిన కార్యమని గ్రహింప శక్యము. కార్యమగు జగత్తు ప్రత్యక్షాది ప్రమాణముచే గ్రహింపబడుచున్నది. కాని యీకార్యము బ్రహ్మకు సంబంధించిన కార్యమా

వారుణిః వరుణం పితరముపససార అధీహి భగవో బ్రహ్మే'త్యుపసన్నమ్యాహ'.— 'యతో వా ఇమాని భూతాని జాయంతే. యేన జాతాని జీవంతి. యత్ప్రయంత్యభిసంవిశంతి. తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి' (తై. 3-1) తస్య చ నిర్ణయవాక్యం—'ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే. ఆనందేన జాతాని జీవంతి. ఆనందం ప్రయంత్యభిసంవిశంతీతి' అన్యాన్యప్యేవంజాతీయకాని

మఱియొకదానికి సంబంధించిన కార్యమా యని నిశ్చయింప శక్యముగాదు. కనుక జన్మాదిసూత్రమనుమానప్రమాణముచే బ్రహ్మమును జెప్పుట కుద్దేశించినది కాదు. మరియెందుకన, బ్రహ్మమును దెలియఁజేయు వేదాంతవాక్యమును జూపుటకై యుద్దేశింపఁబడినది. ప్రకృతసూత్రముచే సూచింపబడుచున్న వేదాంతవాక్య మెద్దియన, "హే పూజ్య, నాకు బ్రహ్మము

యతో వా యనునది యాశ్రుతి.

నుపదేశింపుడని" వరుణపుత్రుడగు భృగువు తండ్రికడ కేగి యడిగెను." అను వాక్యము మొదలు "దేనివలన యీభూతము లుత్పన్నములగుచున్నవో, పుట్టినవి దేనిచేత జీవించుచున్నవో, దేనియందు లయమగుచున్నవో దానిని దెలిసికొనగోరుము. అదియే బ్రహ్మము!" (తై 3-1) అని వరుణుడు చెప్పెను. "ఆనందముచేతనే యీభూతములు పుట్టుచున్నవి. ఆనందముచేతనే జీవించుచున్నవి. ఆనందమునందు లయమగుచున్నవి" యను వాక్యము పైయర్థమునే నిర్ణయించుచున్నది. ఈ యర్థమును జెప్పు నితరవేదాంతవాక్యములుగూడ నిత్యశుద్ధ

వాక్యాని నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావసర్వజ్ఞస్వరూపకారణవిషయాణ్యుదాహర్తవ్యాని ।

బుద్ధముక్తస్వభావము, సర్వజ్ఞము నగు పరబ్రహ్మమే జగత్తునకు కారణమని యుదాహరించుచున్నవి. ఇందువలన జన్మాద్యస్యయతః అను సూత్ర మనుమానప్రమాణముమీద నాధారపడియుండ లేదనియు కేవలానందస్వరూపమగు బ్రహ్మమును జగత్కారణముగ ప్రతిపాదించు తైత్తిరీయశ్రుతివాక్యము నాధారముచేసికొని రచియింపబడినదనియు దెలియుచున్నది.

అధికరణసంగ్రహార్థము. జగత్తు యొక్క జన్మస్థితిభంగములకు కారణమగునది బ్రహ్మము. విచిత్రమగు నీ జగత్తునకు కారణమగు బ్రహ్మము సర్వజ్ఞము సర్వశక్తియుతము. ఇతరవికారము లన్నియు నీమూటియం దవగతమగుచున్నవి. జన్మస్థితిభంగములను మూడింటిని గ్రహించుటచేత వరుణోపదేశశ్రుతి స్ఫురించుచున్నది. ఇతర వికారముల గ్రహించిన జగత్తు స్ఫురించునుగాని తత్కారణమగు బ్రహ్మము స్ఫురింపనేరదు. ఈవాక్యముచే మతాంతరులు కల్పించు కారణాంతరములు త్రోసిబుచ్చబడుచున్నవి. ఈ సూత్ర మనుమానప్రమాణము నాధారముచేసికొని పుట్టలేదు. ధర్మజిజ్ఞాసయందు శ్రుతులు మాత్రము ప్రమాణము. బ్రహ్మజిజ్ఞాసయందు శ్రుతులు శ్రుతిసమ్మతమగు తర్కముగూడ ప్రమాణములు. బ్రహ్మజిజ్ఞాస కనుభవము పర్యవసానము. అది సిద్ధవస్తువిషయము. జగత్తు కార్యము ఇంద్రియవేద్యము. ఈ జగత్కార్యము బ్రహ్మసంబంధమని శ్రుతిచే తెలియును, యతోవా అనునది ఆ శ్రుతి॥ 2.

(3) శాస్త్రయోనిత్వాధికరణమ్ సూ. 3

జగత్కారణత్వప్రదర్శనేన సర్వజ్ఞం బ్రహ్మేత్యుపక్షిప్తం తదేవ ద్రఢయన్నాహ—

శా స్త్ర యో ని త్వా ధి క ర ణ ము

విషయవాక్యము – "అస్యమహతోభూతస్య......"

విశయము — విషయవాక్యముచే బ్రహ్మముయొక్క సర్వజ్ఞత్వము సిద్ధించుచున్నదా? లేదా? యని సందేహము.

పూ. పక్షి — వేదము నిత్యమగుటచే బ్రహ్మము సర్వజ్ఞము కానేరదు.

సిద్ధాంతము — సర్వజ్ఞత్వము సిద్ధించుచున్నది.

అవలోకనీయములగు శ్రుతులు :—

(బృ. 2–4–10.)

అ॥ పూర్వాధికరణమున బ్రహ్మము జగత్కారణమనుటచే ఆతని సర్వజ్ఞత్వసర్వకారణత్వములు జెప్పినట్లే యగుచున్నవి. వేదము నిత్యమగుట వలన బ్రహ్మము సర్వకారణము కాదను యాక్షేపణము మూడవసూత్రమున త్రోసి వేయబడుచున్నది.

[మనసాప్యచింత్యరచనారూపస్య జన్మస్థితిభంగం యతః సర్వజ్ఞాత్సర్వశక్తేః కారణాద్భవతి తద్బ్రహ్మేతి యని] జగత్కారణత్వప్రదర్శనముచే సిద్ధముచేయబడిన బ్రహ్మము